




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 21 | సంచిక : 361 | వెల : 4 | ఆదివారం 08 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం...

● మా నాయకులు ఓడినా ప్రజల్లోనే ఉన్నారన్న సీఎం రేవంత్

నల్గొండ,డిసెంబర్7: వరి వేస్తే.. ఉరేసుకున్నట్లేనని గతంలో కేసీఆర్ అన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మా హయాంలో వరికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని నిరూపించాం. గతంలో ఎమ్మెల్యేలను లాక్కున్నా.. వెనకడుగు వేయకుండా పోరాడామన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో వైద్య కాలేజీ ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేసిన తర్వాత గంధం వారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిది. ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ వ్యక్తే. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుంది. 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తే.. అందులో నల్గొండ జిల్లాకు వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. నల్గొండలో కృష్ణా జలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని మిగతా 2లో...

## ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు

● అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం



వివరాలు 2లో

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు జరిమానా..



వివరాలు 2లో

## ప్రజాపాలన దినోత్సవాలు

● 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

● కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,డిసెంబర్7:తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసు కుంది. 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహా విష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మిగతా 2లో...

# కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

● మళ్లీ అధికారం బీఆర్ఎస్‌కే ఓ సర్వే ప్రతినిధి వెల్లడి ● షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్



/హైదరాబాద్,డిసెంబర్7: కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అప్పుడే బోర్ కొట్టిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు. గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. మిగతా 2లో...

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

● రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా

● డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి


● ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్

● హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్

● ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్

● విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి

● హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!



/హైదరాబాద్,డిసెంబర్7: తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ మిగతా 2లో...

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

● ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు

● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



/హైదరాబాద్,డిసెంబర్7: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. మిగతా 2లో...



## మరో 15 ఏళ్లు మాదే అధికారం

● ఏడాది పాటు అద్భుతమైన పాలన

● రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం

● తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

/హైదరాబాద్,డిసెంబర్7: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు.తెలంగాణలో ప్రభు త్వం కొలువు తీరి ఏడాది సందర్భంగామాట్లాడారు. ఏడాది పాటు అధ్బుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రజాపాలన దినోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

(మొదటి పేజీ తరువాయి)

లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు. సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## తెలంగాణకు మోదీ సర్కార్ ఏం చేసిందో చెప్పాలి

- గత ప్రభుత్వం అడగలేదనే నెపంతో దాట వేసే ధోరణి
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్7:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది అయిన సందర్భంగా ఓ వైపు ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇదే సమయంలో పాలకపక్షం వైఫల్యాలపై బీజేపీ సరూర్ నగర్‌లో బహిరంగ సభకు ప్లాన్ చేసింది. ఈ క్రమంలో బీజేపీపై రుసరుసలాడారు మంత్రి పొన్నం ప్రభాకర్. చారిత్రాత్మక ప్రాంతం చార్మినార్ నుంచి బీజేపీపై పలు ప్రశ్నలు సంధించారు మంత్రి పొన్నం. గడిచిన 11 ఏళ్లలో తెలంగాణకు మోదీ సర్కార్, ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.



తెలంగాణకి ఏమి ఇవ్వక పోగా, గత ప్రభుత్వం అడగలేదనే నెపంతో దాట వేసే ధోరణిని తప్పుబట్టారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మొన్న వరదలు వచ్చినప్పుడు నష్ట పరిహారం ఇవ్వకుండా తెలంగాణపై వివక్ష చూపలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. గతంలో ఆర్కియాలజీ–టూరిజం మంత్రిగావున్న కిషన్‌రెడ్డి మీ ముద్ర ఏది? హైదరాబాద్ నగరానికి ఏం చేశారనేది సరూర్ నగర్ సభలో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అంటే చెరువులకు కేరాఫ్ అని, దాన్ని బాగు చేసుకోవడం తమ బాధ్యతగా చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం కేంద్రాన్ని అన్నిరకాలుగా తెలంగాణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కానీ ఎలాంటి చలనం లేదన్నారు. ముమ్మాటికీ తెలంగాణ ప్రయోజనాలకు నెరవేరుస్తున్నామని చెప్పుకొచ్చారు.

## కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు భావించారు.కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైంది. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ నష్టం జరిగింది. గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయి. ఈ జిల్లాలో కృష్ణా జలాలను ప్రవహింపజేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దుతామని సీఎం చెప్పారు. ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా? గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడితే కుంగిపోవడం. ఒక్కసారి ఓడిపోగానే కుంగిపోయి ఫామ్ హౌస్‌కు పోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినా ప్రజల్లో ఉండి ఎంపీగా గెలిచినట్లు సీఎం అన్నారు.మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 8,500 ఐకేపీల ద్వారా రూ. 500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. 2.70 లక్షల ఎకరాల్లో సన్న వడ్లను నల్గొండ జిల్లా రైతులు పండించారు. మూడురోజుల్లో రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లిస్తున్నాం. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామన్నారు. సన్నాలు పండిస్తే రూ. 500 బోనస్ ఇస్తామని కాబట్టి రైతులు సన్నాలు పండించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సన్నాలనే రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తామని, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సన్నాలనే భోజనానికి వినియోగిస్తామని సీఎం తెలిపారు. మూసీ వద్దని అడ్డంపడే వాళ్లకు ఘోరీ కట్టే శక్తి మీకున్నది. మూసీ ప్రక్షాళన చేయాలా? వద్దా? నల్గొండ ప్రజలు ఆలోచించాలన్నారు. ఎవరు అడ్డొచ్చినా మూసీ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతామని సీఎం అన్నారు.**నల్గొండను.. బంగారుకొండ చేయడమే మా లక్ష్యం...** మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. మనకు ఇతర రాష్ట్రాలతో పోటీ కాదు.. ప్రపంచంతోనే పోటీ అన్నారు. రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేస్తామన్నారు. రూ. 300 కోట్ల నిర్మించిన వైద్య కళాశాలను ప్రారంభించామన్నారు. నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరలో పూర్తి చేస్తామన్నారు.

## ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు

### - అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం

**న్యూఢిల్లీ, డిసెంబర్7:** ప్రధాని నరేంద్ర మోదీని హత్య చేస్తామని ఒక బెదిరింపు సందేశం వాట్సాప్ ద్వారా ముంబై పోలీసులకు శనివారం అందింది. ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్ కు పంపిన ఆ మెసేజ్ లో మోదీని లక్ష్యంగా చేసుకుని ఇద్దరు ఐఎస్ ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని చంపేస్తామని ముంబై పోలీసులకు రెండు వారాల క్రితం కూడా ఒక మెసేజ్ వచ్చింది.ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం వచ్చిన నంబర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఉన్నట్లు గుర్తించామని, దుండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రధాని మోదీ ని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం పంపిన వ్యక్తి మానసిక రోగి అయి ఉండవచ్చని, లేదా మద్యం మత్తులో ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. పీఎం మోదీ ని హత్య చేస్తామని గతంలో ముంబై పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. గతవారం ముంబై పోలీసులకు ఒక అజ్ఞాత కాల్ వచ్చింది. ప్రధాని మోదీని చంపేయనున్నట్లు ఆ కాల్ చేసిన మహిళ హెచ్చరించింది. అనంతరం, ఆ 34 ఏళ్ల మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆమె నేపథ్యాన్ని పరిశీలిస్తున్నారు. గత బుధవారం ఉదయం 9.13 గంటలకు ముంబై మెయిన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఓ మహిళ ఫోన్ చేసి



పీఎం మోదీని చంపేందుకు కుట్ర పన్నారని, అందుకు ఆయుధం సిద్ధంగా ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ - ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

## మరో 15 ఏళ్లు మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు.ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు. విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు. మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు జరిమానా..



**హైదరాబాద్,డిసెంబర్7:**తెలంగాణ సర్కారుకు సుప్రీంకోర్టు రూ.లక్ష జరిమానా విధించింది. రెండు వారాల్లో ఆ జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఒకవేళ చెల్లించకపోతే రికవరీ కోసం కోర్టు రిజిస్ట్రీ తగిన నిర్ణయాలు తీసుకుంటుందని హెచ్చరించింది. విద్యార్థికి స్కాలర్ షిప్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిన కారణంగా తెలంగాణ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయస్థానం జరిమానా విధించింది.తెలంగాణకు చెందిన ఒక విద్యార్థి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి (ఏఓవీఎన్) స్కీం కింద స్కాలర్ షిప్ కోసం 2013లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నాడు. అయితే విద్యార్థి తండ్రి ఏడాది ఆదాయం రూ.2 లక్షలు మించి ఉందన్న కారణంతో దరఖాస్తును తిరస్కరించారు. దీంతో విద్యార్థి తండ్రి గంటా వెంకట నరహరి హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ అనంతరం పిటిషనర్‌కు రూ.10 లక్షల స్కాలర్ షిప్ ఇవ్వాలని 2023లో హైకోర్టు తీర్పు ఇచ్చింది. విద్యార్థి తండ్రి ఏడాది ఆదాయం ఎంతో మరోసారి తెలపాలని స్థానిక కలెక్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలా ఉండగా పిటిషనర్ ఆదాయ వివరాలతో 161 రోజుల తర్వాత హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది.ఆలస్యమైందన్న వాదనలతో ప్రభుత్వ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో ఈ ఏడాది అక్టోబర్ 19న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్‌ను జస్టిస్ జేపీ పార్ధీ వాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి 161 రోజుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1 లక్ష జరిమానా విధించింది. ఈ విషయంలో హైకోర్టు హేతుబద్ధంగా ఇచ్చిన తీర్పులపై రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించవద్దన్న ఉద్దేశంతో ఈ జరిమానా విధిస్తున్నామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## కాంగ్రెస్ అంటేనే ఏమార్చడం

- పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్
- ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,డిసెంబర్7:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేంత్‌రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణం మధ్య నుంచి రోడ్డు వెళ్లడంతో మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికిగాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.. బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్‌ను మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. రైతులను కాదని సర్వేలు నిర్వహించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడం. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా?. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ఆర్ఆర్ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.

# గుండెపోటుతో మృతి




**వరంగల్.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిజిల్ కుంభకోణంలో సామాన్య ఉద్యోగి రఘు ను సస్పెండ్ చేయడంతో గుండెపోటుతో మృతి. రఘు కుటుంబానికి న్యాయం చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు రఘు మృతదేహంతో బంధువుల ఆందోళన

# జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో మరియు నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి




**వరంగల్** జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మరియు హనుమకొండ ప్రధాన న్యాయమూర్తి సిహెచ్.రమేష్ బాబు నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తేదీ:14.12.2024 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో మరియు నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు మరియు ప్రీ- లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు మరియు చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 325 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 217, ఎన్.ఐ.యాక్ట్ - 07, ఎం.ఎ.సి.టి.- 54, ట్రాఫిక్ ఈ చాలన్-616, మనీ రికవరీ-04, అదర్ సివిల్ -35, మరియు ప్రీ-లిటిగేషన్ ఎలక్ట్రిసిటి కేసులు- 542, బ్యాంక్ కేసులు - 1931, బి.ఎస్.యన్.ఎల్. కేసులు- 295 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు వరంగల్ జిల్లాలో-07, నర్సంపేట మండల కోర్టులో-01 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.

ఇప్పటివరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1101 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 793, ఎన్.ఐ.యాక్ట్ - 94, ఎం.ఎ.సి.టి. - 79, బ్యాంక్ రికవరీ కేసులు 15, వివాహ సంబంధిత %-% 52, అదర్ సివిల్ కేసులు- 68 మరియు ప్రీ-లిటిగేషన్ బ్యాంక్ కేసులు %-% 2409, ప్రీ-లిటిగేషన్ బి.ఎస్.యన్.ఎల్. కేసులు- 308. ఈ కేసులను పరిష్కరించుటకు హనుమకొండ జిల్లాలో-07, పర్కాల కోర్టులో- 01 బెంచీలను ఏర్పాటు చేయడము జరిగింది అని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రీ-లోక్ అదాలత్ లో ప్రీ- లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రీ-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేస్తున్నాము.

## సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సికేఎం ఎన్సిసి విద్యార్థుల తరపున విరాళాల సేకరణ





పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామదురై ఆదేశాల మేరకు దేశాయిపేటలోని సి కె ఎం గవర్నమెంట్ కళాశాల ఎన్సిసి క్యాడేట్లు సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం రెపరెపలాడడానికి త్రివిధ దళాలైనా ఇండియన్ ఆర్మీ సైనికులు, నావికాదళ నావికులు, వైమానిక దళ ఎయిర్ మెన్ ల త్యాగాల పునాదులు ఊపిరిలు ఊదుతున్నాయని మన త్రివిధ దళాలకు చెందిన సాయుధ బలగాల అంకితభావం, నిబద్ధత, విధి నిర్వహణ, దేశభక్తి, క్రమశిక్షణ, ప్రాణాలకు తెగించి పోరాడడం, ధైర్యశౌర్య పరాక్రమాలను గుర్తు చేసుకుంటూ వారి శ్రేయస్సు, సంక్షేమాలను కోరుకుంటూ దేశవ్యాప్తంగా డిసెంబర్ 7న పౌర సమాజం సాయుధ దళాల పతాక దినోత్సవాలను నిర్వహించుకోవడం అమరవీరుల కుటుంబాలకు సానుభూతి, సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాల రూపంలో చేయూతను అందించడం మన ధర్మం గా భావించాలని కోరారు. అదేవిధంగా త్రివిధ దళాల సిబ్బంది సేవలను కొనియాడుతూ, వారి త్యాగమయ జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యంగా యువత భరతమాత సేవలో పునీతులు కావాలని కోరడం జరిగింది. అయితే ఈ సందర్భంగా ఎన్సిసి కాడెట్స్ సి కె ఎం గవర్నమెంట్ కళాశాల నుండి పోచమ్మ మైదాన్ జంక్షన్ వరకు ఉన్న వివిధ వ్యాపారస్తులు, దుకాణదారులు, ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది, యువత అందరూ విరాళాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, అతిథి అధ్యాపకులు, బోధన బోధ నేతర సిబ్బంది మరియు ఎన్సిసి కాడెట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# క్షయ వ్యాధి లక్షణాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**



**పెద్దపల్లి, చేరాలరవీందర్,డిసెంబర్ - 07: (న్యూస్ 9):** క్షయ వ్యాధి లక్షణాల పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము హైరిస్క్ గలవారు పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎక్స్ క్యూటివ్ మెంబర్, డి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ ఆరు నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్ల్యు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్, కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ తో రోడ్లపై నడిపితే వాహనం సీజ్...



జిల్లా కలెక్టర్ : కోయ శ్రీ హర్ష......

**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్ -07 ( న్యూస్ 9):** ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నాయని , రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి పట్టుపడితే 1000 రూపాయల జరిమానా, రెండవసారి పట్టుపడితే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్...



**మంథని, డిసెంబర్ -07 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలో కొరవేని లక్ష్మి ఇటీవల మరణించగా, ఆకుల బుచ్చమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి ఇరువురి కుటుంబ సభ్యులకు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.

# ఎన్ టి పి సి లో భక్తిశ్రద్ధలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం



**జ్యోతి నగర్, 7 డిసెంబర్ :** శనివారం సుబ్రహ్మణ్యం షష్టి సందర్బంగ ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం లోని హరి హర దేవాలయం ప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ గారు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. మార్గశీర్ష మాసంలో శుక్ల పక్షంలో వచ్చే షష్ఠీ తిథికి సుబ్రహ్మణ్య షష్ఠి అని పేరు అని వేదపండితులు వామన శర్మ గారు మాట్లాడుతు అన్నారు. శివపురాణంలో వేదవ్యాసుడు, నందీశ్వరుడికి షష్ఠి రోజు కుమారస్వామి ఆవిర్భావ ఘట్టం శ్రవణం చేయడం వల్ల ఎటువంటి సత్ఫలితాలు కలుగుతాయో వివరించారు. ఈపూజా కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, అయ్యప్ప దేవాలయ మెంబర్ పొలినేని సంపత్ రావు, అయ్యప్ప స్వాములు యార రాము స్వామి, వేణు గోపాల్ స్వామి , భరత్ స్వామి, రజనికాంత్ స్వామి, సూర్య స్వామి తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని /పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్- 07: ( న్యూస్ 9):** వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ వాహనాల కోరత ఉండవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నాయకులను నిలదీస్తేనే పథకాలు వస్తాయని ప్రజలు భావిస్తున్నారు

- సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుండ్లు... - సంక్రాంతికిస్తమని ముందే రైతు సంబరాలు చేసిండ్లు..
- ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లేలా పరిపాలన సాగుతోంది...
- మంథని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్, పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని / పెద్దపల్లి, రవీందర్, డిసెంబర్ -07 (న్యూస్ 9):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మలహార్ రావు మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కార్కే దక్కుతుందన్నారు. మానిఫెస్టో కమిటి చైర్మన్గా 420హమీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. కనీసం అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీలు లేకుండా చేస్తామని చెప్పి ఈనాడు ఫార్మా సిటీల కోసం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వివరించారు. ప్రజల్లో తమ ప్రభుత్వంపై వ్యతిరేకత లేదని వందల కోట్లు పెట్టి సభలు పెడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.


## మిని క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీనుబాబు - ఎంసిపిఎఫ్ మంథని అధ్యక్షులు ఐతు దేవిడ్



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ డిసెంబర్ -07 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా, మంథని డివిజన్, రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీ లో శుక్రవారం రోజున ఎంసీపీఎఫ్ రామగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు యువ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర,సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీను బాబు.అయన మాట్లాడుతూ.... ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి. యావత్ తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరూ ,ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెండు రమాదేవి- సురేష్ రెడ్డి, టి పి సి సి స్టేట్ లీగల్ ఉపాధ్యక్షులు చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంథని కాన్స్టిట్యూషన్ అధ్యక్షులు ఐతు దేవిడ్, సెక్రటరీ అశోక్, జయరాజ్,కృపాకర్, గౌరవ అధ్యక్షులు ఎలీషా,అధిక సంఖ్యలో క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


## హిమాచల్‌ను వణికించిన వరుస భూకంపాలు.. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు కంపించిన భూమి



**హైదరాబాద్:**హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడిం చింది.భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

## తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు.. మహబూబ్‌నగర్ జిల్లాలో భూకంప కేంద్రం

**హైదరాబాద్:**తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు.



భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచే సుకు న్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపిం చింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి.తెలంగాణలో భూకంపాలకు కారణం ఇదేనా!భూకంపాలు సంభవించే ప్రాంతాలను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్-2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్-2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మేము కోరుకుంటున్నదీ అదే.. త్వరలోనే కలిసి మాట్లాడుతాం : దీదీ ప్రకటనపై సంజయ్ రౌత్



**హైదరాబాద్:**అవకాశం ఇస్తే ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసి ందే. దీదీ ప్రకటనపై శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ తాజాగా స్పందించారు. తాము కోరుకుంటున్నది కూడా అదే అని వ్యాఖ్యా నించారు. ఈ విషయంపై మాట్లాడేందుకు త్వరలో కోల్‌కతా వెళ్లనున్నట్లు చెప్పారు.మమతా జీ అభిప్రాయం మాకు తెలుసు. ఆమె భారత కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలనే మేమూ కోరుకుంటున్నాం. దీదీ అయినా, అరవింద్ కేజ్రీవాల్ అయినా, శివసేన అయినా.. మేమంతా కలిసే ఉన్నాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో మాట్లాడేందుకు మేము త్వరలో కోల్‌కతా వెళ్తాం' అని సంజయ్ రౌత్ విలేకరుల సమావేశంలో అన్నారు.కాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి పనితీరు పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బెంగాల్ వార్తా చానెల్ న్యూస్ 18 బంగ్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష కూటమికి సారథిగా వ్యవహరిస్తూ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలనని చెప్పారు. ఇండియా కూటమిని తాను ఏర్పాటు చేశానని, అవకాశం ఇస్తే కూటమి సజావుగా నడిచేలా చూసుకుంటానని మమత చెప్పారు. బెంగాల్ నుంచే కూటమిని నడిపించగలనని పేర్కొన్నారు.

## తిరుమలలో దాతలకు సంవత్సరానికి మూడు వీఐపీ బ్రేక్ దర్శనాలు



**తిరుమల :** ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ (జనరల్) దర్శనాలను ఇవ్వాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. 2008లో టీటీడీ సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.
అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్టంగా 5గురు కుటుంబ సభ్యులకు సంవత్సరానికి 3 రోజులు వీఐపీ బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతి ఇవ్వాలని, రూ. 2,500 టారిఫ్‌లో సంవత్సరానికి 3 రోజులు వసతి , సంవత్సరానికి ఒకసారి 20 చిన్న లడ్డూలు( %ఝుుఎబ%) ప్రసాదంగా అందించాలని నిర్ణయించింది.దాతల దర్శన సమయంలో సంవత్సరానికి ఒకసారి బహుమానంగా ఒక దుపట్టా, ఒక బ్లౌజ్, మొదటిసారి దర్శన సమయంలో 5 గ్రాముల బంగారు డాలర్, 50-గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సంవత్సరానికి ఒకసారి పది మహాప్రసాదం ప్యాకెట్లు, విరాళం పాస్‌బుక్ జారీ చేసిన తేదీ నుంచి 25 సంవత్సరాల పాటు ఈ సేవలు అందుతాయని స్పష్టం చేసింది.


# సిరులు కురిపిస్తున్న ఆయిల్ పామ్ తోటలు, రూ.20413 చేరిన టన్ను గెలల ధర

**హైదరాబాద్:**రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు రైతులకు బంగారు పంటగా మారింది. ధర పెరగడంతో పాటు ప్రభుత్వం నుంచి రూ.50, 000 వరకు సబ్సిడీ అందుతుండడంతో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఒకసారి దిగుబడి ప్రారంభం అయితే క్రమం తప్పకుండా ఆదాయం వస్తుండడం, కూలీల కొర త, కోతుల సమస్య లేకపోవడంతో క్రమంగా ఆయిల్ పామ్ సాగు పెరుగుతుంది.వంటలో ఉపయోగించే నూనెలో దాదాపు 65-70 శాతం పామ్ ఆయిల్ ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నప్పటికి మన దేశంలో పామ్ ఆయిల్ సాగు బాగా తక్కువ ఉండడం, మలేషియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకుం టున్నాం. ప్రపంచంలో అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పం టలో ఆయిల్ పామ్ పంట ఒకటి. భారతదేశం ముడి చమరు ( పెట్రోల్, డీజిల్ ) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్) ని దిగుమతి చేసుకుంటుంది. వంట నూనెలో దీని వాటా 65-70 శాతం వరకు ఉంటుంది. గత 100 సంవత్సరాలు నుంచి భారత దేశం వంట నూనె డిమాండ్ లో 80% వరకు దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకి తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీ ఇస్తున్నాయి. దీనికి తోడుగా



రైతులకి ఎరువులు అంతర పంటలకు పెట్టుబడి సాయం కింద ఒక ఎకరానికి రూ.4200 మొదటి 4 సవంత్సరాలు ఇస్తుంది.ఏడాదిలోనే రూ.7000 పెరిగిన ధరరాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో విదేశాల నుంచి దిగుమతి అయ్యే పామ్ ఆయిల్ మీద 20 శాతం సుంకం విధి స్తూ కేంద్రం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. ఆయిల్ పామ్ ధర నిర్ణయంలో తీసుకునే ఆయిల్ ఎక్ష్ ట్రాక్షన్ రేట్ (ఓఈఆర్) ను 2024-25 సంవత్సరానికి 19.42 శాతంగా ప్రభుత్వం నిర్ణం యించింది. (గత సంవంత్సరంలో 2023-24 ఓఈఆర్ 19.32 కాగా) దీని వలన కూడా రైతులకి ఆయిల్ పామ్ గెలలు సుమాంంగా రూ. 160-180 వరకు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో గడిచిన ఆరు నెలలోనే రూ. 7000 వరకు రేటు పెరిగి టన్ను ధర రూ.20413 రైతులకు గిట్టుబాటు అవుతుంది.సిరిసిల్ల జిల్లాలో 2100 ఎకరాల్లో సాగురాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ తోటలు 2022-23 నుంచి ప్రారంభం అయ్యాయి. ఇప్పటి వరకు 2100 ఎకరాలలో 700 మంది రైతులు ఈ పంటని సాగు చేస్తున్నారు. వచ్చే సంవంత్సరం 2025-26 ఆగష్టు నుంచి మొదటి కోత ప్రారంభం అవుతుంది. కోసిన పంటని దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాల ద్వారా మార్కెటింగ్ జరుగుతుంది. ప్రతి నెల ధర ప్రభుత్వం నిర్ణయిస్తుంది.ఎకరానికి ఏటా లక్ష గ్యారంటీ ఆదాయంఆయిల్ పామ్ సాగు చేస్తే ఏటా ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం గ్యారంటీగా వస్తుందంటున్నారు అధికారులు. పంట సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుందని, 4 నుంచి 6వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10 నుంచి 15 టన్నులు దిగుబడి వస్తుంది. ఫ్రీ యునిక్ కంపెనీ వారు పంట గెలలు కొనుగోలు చేస్తారు. పంట కొనుగోలు చేసిన వారం రోజులలో రైతు బ్యాంకు ఖాతాకు డబ్బు జమ అవుతోంది. కచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారులు ఉండరు. రైతు లు ఆయిల్ పామ్ పంట సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా అభి వృద్ధి చెందాలని సిరిసిల్ల డివిజన్ ఉద్యాన అధికారి వి. గోవర్ధన్, కోరారు. ఆసక్తి కోరుతున్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీలో 42 ఉద్యోగాలు




**హైదరాబాద్:**హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఆన్ లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ గడువు మరో రెండు రోజుల్లో ముగియనుంది. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 9వ తేదీలోపు అప్లికేషన్ చేసుకోవాల్సి ఉంటంది.మొత్తం 42 బ్యాక్ లాగ్ ఖాళీలు ఉన్నాయి. అత్యధికంగా 21 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఉన్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు.సైన్స్, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, హ్యుమానిటీస్, ఎకనామిక్స్ విభాగాల్లో ఈ పోస్టులు ఉన్నాయి.దరఖాస్తు విధానం%అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ లోకి వెళ్లి అప్లికేషన్ చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం రూ. 1000 చెల్లించాలి. ఆన్ లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ లో కూడా అప్లికేషన్లు పంపవచ్చు. ఇందుకు డిసెంబర్ 16వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. ఆన్ లైన్ నుంచి అప్లికేషన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలను నింపాలి. పూర్తి చేసిన ఫామ్ ను ఆఫ్‌లైన్ అప్లికేషన్లను ' ది అసిస్టెంట్ రిజిస్ట్రార్, రిక్రూట్‌మెంట్ సెల్, రూమ్ నంబర్:- 221, మొదటి అంతస్తు, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ప్రొఫెసర్, సి.ఆర్. రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ, గచ్చిబౌలి, హైదరాబాద్- 500 04' చిరునామాకు పంపించాలి.42 ఖాళీలు - ముఖ్య వివరాలు:ఉద్యోగ నోటిఫికేషన్ - సెంట్రల్ వర్శిటీ, హైదరాబాద్.ఉద్యోగాలు - టీచింగ్ ఖాళీలుమొత్తం ఖాళీలు - 42(బ్యాక్ లాగ్)ఖాళీల వివరాలు - ప్రొఫెసర్లు 20, అసోసియేట్ ప్రొఫెసర్లు 21, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 01 ఉద్యోగాలు ఉన్నాయి.సబ్జెక్టులు : సైన్స్, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, హ్యుమానిటీస్, ఎకనామిక్స్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి.
అర్హతలు - సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ, నెట్/ స్లెట్/ సెట్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. బోధన/ పరిశోధనానుభవం కలిగి ఉండాలి.దరఖాస్తులు - ఆన్ లైన్ విధానంఆన్‌లైన్ దరఖాస్తులకు తుది గడువు -09 డిసెంబర్ 2024ఆఫ్ లైన్ లో కూడా అప్లికేషన్లు పంపవచ్చు. ఇందుకు 16 డిసెంబర్ 2024వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. ఎంపిక విధానం - అకడామిక్స్ తో పాటు ఇంటర్వ్యూ, డెమో ఆధారంగా ఎంపిక చేస్తారు.అధికారిక వెబ్ సైట్ అప్లికేషన్ లింక్ వరంగల్ నిట్ లో ఖాళీలు:నాన్ టీచింగ్ ఖాళీల భర్తీకి వరంగల్‌లోని 'నిట్' ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. మొత్తం 56 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఇందులో అత్యధికంగా ఆఫీస్ అటెండెంట్, ల్యాబ్ అసిస్టెంట్ ఖాళీలు ఉన్నాయి. డైరెక్ట్, డిప్యూటేషన్ ప్రాతిపదికన ఈ పోస్టులను రిక్రూట్ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. లింక్ పై క్లిక్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

# సంతలకు వేములవాడ రాజన్న కోడెలు..! మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఈసారి వేములవాడ ఆలయ ఈవో కారణంగా మంత్రిపై విమర్శలు వస్తున్నాయి. ఆలయ కోడెల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. కోడెలను నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తికి అప్పగించారని ప్రచారం జరుగుతోంది.వేములవాడ రాజన్న కోడెలుతెలంగాణ మంత్రి కొండా సురేఖ మరో వివాదంలో చిక్కుకున్నారు. వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం మంత్రికి సమస్యగా మారింది. కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఆగస్టు 12న 49 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. ఒకే వ్యక్తికి 49..నిబంధనలకు విరుద్ధంగా ఒకే వ్యక్తికి 49 కోడెలను అప్పగించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ నాయకుల ఫిర్యాదుతో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అయితే.. ఈ వ్యవహారం వెనక మంత్రి సురేఖ ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఒక్క



వ్యక్తికే 49 కోడెలను ఎలా ఇస్తారని.. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.సంతలకు కోడెలు.. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలో మనుగొండ గ్రామం ఉంది. ఇక్కడి శ్రీరాజేశ్వర సొసైటీ అధ్యక్షుడు మాదాసి రాంబాబు పేరుతో ఏర్పాటు చేసిన లెటర్ ప్యాడ్‌తో.. రాజన్న కోడెలను తరలిస్తున్నారు. ఈ లేఖను మంత్రి సిఫారసు చేసినట్లు ఉంది. 60 కోడెలకు 49 కోడెలు పక్కదారి పట్టడం చర్చనీ యాంశమైంది. శ్రీరాజేశ్వర సొసైటీ పేరుతో అక్కడ ఎలాంటి గోశాల లేదని.. వేములవాడ నుంచి తీసుకెళ్లిన కోడెలను సం తలో అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తు న్నాయి.కోడె మొకు ్కలకు ప్రాధాన్యత..దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో సమర్పించుకునే కోడెలను.. ఆలయ అధికారులు వివిధ గో సంరక్షణ సొసైటీలకు, గోశాలలకు అప్పగిస్తారు. అయితే.. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు.. వేములవాడ ప్రాంతంలోని స్థానిక రైతులకు రాజన్న కోడెలను అందిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.ఎక్కువ ఆదాయం..వేములవాడ దేవాల యానికి ఎక్కువ ఆదాయం కోడె మొక్కుల ద్వారానే వస్తుంది. ఈ నేపథ్యంలో.. కోడెల సంరక్షణ కోసం ఆలయ అధికారులు రెండు గోశాలలను ఏర్పాటు చేశారు. మూడు రూపాల్లో కోడెలను భక్తులు మొక్కుల రూపంలో సమర్పిం చుకుం టున్నారు1.నిజ కోడె. అంటే.. భక్తులు గోశాలలో కొని స్వయంగా కొడెను తీసుకువచ్చి స్వామివారి సమర్పిస్తారు.2. కోడె టికెట్ కొని కోడెమొక్కులు చెల్లించుకుంటారు.3. రైతులు, భక్తులు స్వయంగా ఇంటి నుంచి తీసుకొని వచ్చి.

# తెలంగాణ విద్యార్థులకు కేంద్రం వరం.. 30 ఏళ్ల తర్వాత కీలక నిర్ణయం




**హైదరాబాద్:**తెలంగాణలో 7 నూతన జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత మళ్లీ తెలంగాణలో కొత్తగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణకు 7 కొత్తవి కేటాయించడంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెప్పారు. ఎక్కడె క్కడ..తెలంగాణలో నిజామాబాద్, కొత్తగూడెం భద్రాద్రి, జగి త్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబుబ్‌నగర్, సూర్యపేట, సంగారెడ్డిలో కొత్తగా నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. కరీంనగర్, ఖమ్మం, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, నల్గొండ, కామారెడ్డి, రంగారెడ్డి, వరంగల్, కుమురంభీం ఆసిఫాబాద్‌లో ఇప్పటికే జవహర్ నవోదయ విద్యాలయాలు ఉన్నాయి.రెండింటితో..దాదాపు 30 ఏళ్ల కిందట తెలంగాణ ప్రాంతంలో 1986-87లో రెండు విద్యాలయాలను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1987-88లో ఐదు, మళ్లీ 1991-92లో ఒకటి, 1993-94లో మరొకటి ఏర్పాటయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి దాకా ఒక్కటి కూడా రాలేదు. ఇప్పుడు ఏకంగా ఏడు ఒకేసారి రాబోతున్నాయి.ఎంతో మందికి మేలు. .తెలం గాణ రాష్ట్రంలోని 9 జవహర్ నవోదయ విద్యాలయాల్లో 4,287 మంది చదువుకుంటున్నారు. వీరిలో బాలురు 2,566, బాలికలు 1,721 మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు 3,684 మంది ఉండగా.. పట్టణ ప్రాంత చిన్నారులు 603 మంది ఉన్నారు. జనరల్ 449, ఓబీసీలు 1,949, ఎస్సీలు 1,039, ఎస్టీలు 850 మంది ఉన్నారు.దేశ వ్యాప్తంగా 7 రాష్ట్రాల్లో 28 నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీటి ఏర్పాటుకు 2024-29 మధ్యకాలంలో సుమారు రూ.2,359 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మూల ధన వ్యయం కోసం రూ.1,944 కోట్లు, పాఠశాలల వేశారు.

# కరీంనగర్ కు అరుదైన గౌరవం - అంబేడ్కర్ వర్శిటీ వీసీగా ఘంటా చక్రపాణి నియామకం

**హైదరాబాద్:**డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా సీనియర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితులయ్యారు. ప్రభుత్వ సిఫారసుతో ఆయన నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. దీంతో కరీంనగర్ జిల్లా వాసికి అరుదైన గౌరవం దక్కినట్లయింది. సీనియర్ ఆచార్యులైన ఆయనకు సమున్నత పదవిలో బాధ్యతలు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వివాదరహితుడిగా పేరొందిన చక్రపాణి గత ప్రభుత్వ హయాంలోనూ టీఎస్పీఎస్సీ చైర్మన్ గా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడంతో దూరవిద్యకు సేవనందించే అవకాశం లభించినట్లైంది.చక్రపాణి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014 నుంచి 2020 వరకు తొలి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) చైర్మన్ గా పని చేశారు. కరీంనగర్ సమీపంలోని ఎల్ఎండీ నిర్మాణంలో మునిగిన యాస్వాడ గ్రామంలో ఘంటా జన్మించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్టలో స్థిరపడ్డారు. యాస్వాడ, ఎలగందల్, రామగుండం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యనభ్యసించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లారు. ఓయూలో ఎంఏ,



పీహెచ్ఏ సోషియాలజీ, ఎంసీజే చేశారు.నాడు జర్నలిస్టు...నేడు వైస్ ఛాన్సలర్1985లో జీవగడ్డ దినపత్రికలో పాత్రికేయుడిగా ప్రవేశించి, ఆ తర్వాత పలు పత్రికల్లో రిపోర్టర్ గా, సబ్ ఎడిటర్ గా పని చేశారు. 1990లో టీచింగ్ వైపు మళ్లారు. కాకతీయ యూనివర్సిటీలో సోషియా లజీ ప్రొఫెసర్ గా చేరారు. 1994లో అంబేద్కర్ యూనివ ర్సిటీలో సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, 2009లో ప్రొఫెసర్గా పదోన్నతి పొందారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. పలు సామాజిక అంశాలపై అధ్యయనాలు, రచనలు, విశ్లేషణలతో తెలంగాణ సమాజానికి సుపరిచితులుగా మారారు. 2004లో డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నక్సల్స్ తో జరిపిన శాంతి చర్చల సందర్భంగా పీస్ ఇనిషియేటివ్ కమిటీ వ్యవస్థాపకుల్లో ఘంటా ఒకరు. కాల్పుల విరమణ కమిటీకి ఆయన కన్వీనర్ గా పని చేశారు. వీసీగా చక్రపాణి నియామకంపై ఉమ్మడి జిల్లావాసులు హర్షం వ్యక్తం. చేస్తున్నారు.గతంలో కీలక పదవులు..ఘంటా చక్రపాణి కే కాకుండా గతంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులకు కీలక పదవులు లభించాయి. వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన డా.సి.నారాయణ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీగా పని చేశారు. ఇదే మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. రాంరెడ్డి దూరవిద్య పితామహుడుగా పేరు ఉంది. ఈయన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి తొలి వీసీగా వ్యవహరించారు. అలాగే హన్మాజీపేటకు చెందిన సంకశాల మల్లేశం కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం వీసీగా ఇటీవలి వరకు కొనసాగారు.కోనరావుపేట మండలం నాగారానికి చెందిన ఆర్థికవేత్త సీహెచ్. హనుమంతరావుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కులపతిగా బాధ్యతలు నిర్వ ర్తించారు. కొన్ని నెలల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ విశ్వవిద్యాలయాలకు వీసీల వీసీలను నియమించింది. అందులోనూ సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన జిఎన్. శ్రీనివాస్ పాలమూరు విశ్వవిద్యాలయానికి వీసీగా నియమితులయ్యారు.

# రుణమాఫీ పూర్తయినట్టేనా..! ఆ రైతుల పరిస్థితేంటి..?

**హైదరాబాద్:**తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసింది. అత్య ంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్కార్రూ. 2 లక్షలలోపు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది. అందుకు తగ్గట్టుగానే అర్హులను గుర్తించివారి ఖాతాల్లో డబ్బులను జమ చేసింది. ఇప్పటి వరకు నాలుగు విడతల్లో డబ్బులను విడుదల చేశారు.ఇటీవలే చేసిన నాల్గో విడతపై చాలా మంది రైతులు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా ఇందులో రూ. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ఉన్నారు. ఇప్పటికే వీరందరికీ కుటుంబ నిర్ధారణ కూడా పూర్తి అయింది. రూ. 2 లక్షల కంటే ఎక్కువగా ఉన్న డబ్బులను కూడా బ్యాంకులకు చెల్లించారు. అయినప్పటికీ వీరి రుణమాఫీ డబ్బులు జమ కాలేదు. ఇలా అన్ని జిల్లాల్లోనూ సమస్యలు తెరపైకి వస్తున్నాయి. మరోవైపు రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలన్నీ 100 శాతం పూర్తి చేశామని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నూటికి నూరు శాతం రుణమాఫీ పూర్తి అయిందని చెప్పుకొచ్చారు. సీఎం ప్రకటన నేపథ్యంలోచాలా మంది రైతులు గందరగోళానికి గురవుతున్నారు. అర్హులుగా ఉన్నప్పటికీతమకు ఇంకా రుణమాఫీ కాలేదని వాపోతున్నారు. వరాలను సవరించుకున్నానిజానికి రూ. 2 లక్షల కంటే ఎక్కువగా రుణం ఉన్న రైతులకు కుటుంబ నిర్ధారణ చేసింది వ్యవసాయం శాఖ. వివరాల్లో తప్పులు దొర్లటంతో వాటిని కూడా పరిష్కారం చేసేలా స్వయంగా రైతుల వద్దకే అధికారులు వెళ్లారు. వివరాల నమోదు తర్వాత సెల్ఫీలు కూడా తీసుకొని మొబైల్ యాప్ లో నమోదు చేశారు. క్షేత్రస్థాయిలో ఇదంతా




జరిగినప్పటికీ తాజాగా విడుదలైన జాబితాల్లో చాలా మంది రైతుల పేర్లు కనిపించలేదు. ఇదే విషయాన్ని పలువురు రైతులు చెబుతూ వాపోతున్నారు. ఏఈవోలను సంప్రదిస్తూ.. గోడు వెల్లబోసు కుంటున్నారు.నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలో ఉన్న బ్యాంకులో ఓ రైతు రూ. 2 లక్షల రూపాయల రుణం తీసుకు న్నాడు. ప్రభుత్వం నిర్ణయించన కటాఫ్ తేదీలోపే లోన్ పొం దాడు. ఈ రూ. 2 లక్షలకు ఇంట్రెస్ట్ రూ. 12 వేలకు పైగా కాగామొత్తం రూ. 2 లక్షల 12 వేలు పెండింగ్ లో ఉంది. రూ. 2 లక్షలు కాకుండా.. పైన ఉన్న 12 వేల రూపాయలను ఇప్ప టికే సదరు రైతు బ్యాంకులో చెల్లించారు. కుటుంబ నిర్ధారణ కూడా చేయించుకున్నారు. అగ్రికల్చర్ అధికారులు వివరాలను కూడా సేకరించారు. రూ. 2 లక్షల రూపాయలు మాఫీ అవుత ాయని భావించారు.ఇటీవలే పాలమూరు సభ వేదికగా నాల్గో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన జాబితాలను బ్యాంకుల వారీగా విడుదల చేశారు. ఇందులో సదరు రైతు పేరు మాత్రం లేదు. ఇదే విషయాన్ని వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేదని వాపోయాడు. ఇలా అన్ని జిల్లాల్లోనూ సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. రుణమాఫీ కానీ రైతులు ఏఈవో కార్యాలయాలను సంప్రదిస్తున్నారు. అయితే అర్హులు ఇంకా ఏవరైనా ఉన్నా.. వారికి మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ అధికారికంగా ఎలాంటి ఆదేశాలు మాత్రం రాలేదు. రుణమాఫీ లెక్కలు:పూర్తిస్థాయి రుణమాఫీ కోసం రూ. 30 వేల కోట్లు అవసరమవుతుందని సర్కార్ భావించింది. సీఎంతో పాటు పలువురు మంత్రులు కూడా ఇదే విషయాన్ని పలు సందర్భాల్లో చెప్పారు. అయితే ఈ ఏడాది ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో రూ. 26,000 కోట్లు కేటాయించారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. కొద్దిరోజులు కిందట ప్రధాని మోదీకి లేఖ రాసిన సీఎం రేవంత్ రెడ్డి.. రుణమాఫీ లెక్కలను కూడా ప్రస్తావించారు. మొదటి విడతలో 11,34412 రైతుల ఖాతాల్లోకి రూ. 6,034,97 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇక రెండో విడతలో 640823 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 6,190,01 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. మూడో విడత కింద 446832 రైతుల ఖాతాల్లోకి రూ. 5,544,24 జమ చేసినట్లు ప్రస్తావించారు.పాలమూరు వేదికగా జరిగిన సభలో నాల్గో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఈ విడతలో 3,13897 రైతుల ఖాతాల్లోకి చేశారు.


# యాదాద్రి జిల్లాలో విషాదం - చెరువులోకి దూసుకెళ్లిన కారు, ఐదుగురు యువకులు మృతి

**హైదరాబాద్:**యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. శనివారం తెల్లవారుజామున అదుపు తప్పిన ఓ కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు యువకులు మృతి చెందారు. మృతదేహాలను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతులను హైదరాబాద్ లోని హయత్ నగర్ కు చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్ లుగా గుర్తించారు. మణికంఠ అనే యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక వివరాల ప్రకారం ఈ ప్రమాదం ఉదయం 5 గంటలకు జరిగినట్లు తెలిసింది. 5. 27 గంటలకు పోలీసులకు సమాచారం అందటంతో వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదు మంది చనిపోగా%ూ% మేడబోయిన మణికంఠ యాదవ్(21) ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే మద్యం మత్తులో ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.మృతుల వివరాలు :బాలు (19) - ఎల్బీ నగర్హర్ష (21) - ఎల్బీ నగర్దినేశ్ (21) - ఎల్బీ నగర్వంశీ గౌండ్ (23) - ఆర్టీసీ కాలనీ, ఎల్బీ నగర్డ్రైవర్ కూడా చనిపోయ ాడు.మణికంఠ యాదవ్ ప్రాణాలతో బయటపడ్డారు. ఇతను రామన్నపేటకు చెందిన వాడు కాగా ప్రస్తుతం బోడుప్పల్ ఉంటున్నాడు.ఆరు మంది కారులో వెళ్తుండగాజలాల్పూర్ చెరువు సమీపంలోని క్రాస్ వద్ద కారు అదుపు తప్పింది. నేరుగా చెరువులోకి దూసుకెళ్లింది. శుక్రవారం రాత్రి మద్యం సేవించినట్లు ప్రాథమికంగా తేలింది. కేసు నమోదు చేసుకున్న పోచంపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రాణాలతో బయటపడిన మణికంఠ నుంచి వివరాలను సేకరిస్తున్నారు.



# తెలంగాణ టెట్ సిలబస్ విడుదల

**హైదరాబాద్:**తెలంగాణలో ఈ ఏడాది రెండోసారి టెట్ నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆన్ లైన్ దరఖాస్తుల ప్రక్రియ కూడా ముగిసింది. ఈ పరీక్ష కోసం మొత్తం 2,75,773 మంది దరఖాస్తు చేశారు. పేపర్-1కు 94,335 అభ్యర్థులు అప్లికేషన్ చేసుకోగా%ూ% పేపర్-2కు 1,81,438 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ తెలిపింది.తాజాగా టెట్ అభ్యర్థులకు విద్యాశాఖ మరో అప్డేట్ ఇచ్చింది. టెట్ సిలబస్ ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు వెబ్ సైట్ లో సిలబస్ ఆప్షన్ ను తీసుకొచ్చింది. మొత్తం 15 పేపర్లకు సంబంధించిన సిలబస్ వివరాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. లింక్ పై క్లిక్ చేసి అభ్యర్థులు సిలబస్ కాపీలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. అయితే గత టెట్కు, తాజా టెట్ సిలబస్కు ఎటువంటి మార్పు లేదు.టెట్ సిలబస్ ఇలా డౌన్లోడ్ చేసుకోండి:టెట్ అభ్యర్థులు వెబ్ సైట్ లోకి వెళ్లాలి.హోంపేజీలో కనిపించే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇక్కడ కొత్త విండో ఓపెన్ అవుతుంది.ఇక్కడ హోం పేజీలో కనిపించే ఆప్షన్ పై నొక్కాలి.15 పేపర్ల పేర్లు




కనిపిస్తాయి. ఆ పక్కనే సిలబస్ డౌన్లోడ్ ఆప్షన్ ఉంటుంది. దానిపై నొక్కితే సిలబస్ కాపీ డౌన్లోడ్ అవుతుంది.ప్రింట్ ఆప్షన్ పై నొక్కి కాపీని పొందవచ్చు.టెట్లో రెండు పేపర్లు:'టెట్ లో రెండు పేపర్లు ఉంటాయి. అందులో పేపర్-1 సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియామకానికి, పేపర్-2 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కోసం అర్హత సాధించేందుకు నిర్వహిస్తారు. పేపర్-2లో మళ్లీ గణితం, సైన్స్, సాంఘికశాస్త్రం రెండు వేర్వేరు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 150 మార్కులకు ఉంటుంది. పేపర్-1కు 1-8 తరగతులు, పేపర్-2కు 6-10 తరగతుల ప్రామాణికంగా ప్రశ్నలు ఉంటాయి.అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు. ఇక టెట్ లో మంచి స్కోర్ సాధిస్తే.. డీఎస్సీలో మార్కులు యాడ్ అవుతాయి. రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.అర్హత సాధించాలంటే..?టెట్ పరీక్ష మొత్తం 150 మార్కులకు ఉంటుంది. అయితే ఇందులో జనరల్ కేటగిరీలో ఉన్న అభ్యర్థులు 90 మార్కులు సాధించాల్సి ఉంటుంది. అలాగైతేనే టెట్ లో అర్హత సాధించినట్లు అవుతారు. ఇక బీసీ అభ్యర్థులకు 75 మార్కులు రావాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు 60 మార్కులు సాధిస్తే టెట్ అర్హత సాధించినట్లు అవుతుంది. టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు అర్హులవుతారు.

# 1400 మంది మలయాళీలు.. 700 కోట్లు కాజేశారు.. కేరళ నర్సులపై కేసు




**కొచ్చి:** కేరళ నర్సుల పై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది.ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది.గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్హోల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడించింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు.

తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది.ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

# కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



**హైదరాబాద్:**ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు ప్రఖ్యాత కింగ్ఫిషర్ టవర్స్ రూ.50 కోట్లు వెచ్చించి విలాసవం తమైన ఫ్లాట్ను కొనుగోలు చేసినట్లు సమా చారం.నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్ రూమ్ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.కింగ్ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల ్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్ఫిషర్ టవర్స్లో మూడు బ్లాక్లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్మెంట్లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# తొందరపడి హడావుడి చేయనక్కర్లేదు.. సిట్ చీఫ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్:**ఏపీలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, స్మగ్లింగ్పై సమగ్ర విచారణ కోసం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజిలాల్ చీఫ్గా ఆరుగురు సభ్యులతో ఈ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. సిట్ సభ్య లుగా సీఐడీ ఎస్పీ ఉమా మహేశ్వర్, డీఎస్పీలు అశోక్వర్ధన్, గోవిందరావు, బాలసుందర్ రత్తయ్య కొనసాగనున్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై విచారణ జరిపేందుకు ఏపీ ప్రభుత్వం సిట్కు విస్తృత అధికారాలు కల్పించింది. ఏ ప్రభుత్వం నుంచైనా సమాచారం తీసుకునే అధికారాన్ని ఇచ్చింది. సాక్షుల విచారణ, డాక్యుమెంట్ల సీజ్తో పాటు నిందితులను అరెస్టు చేసేలా సిట్కు అధికారాలు కల్పించింది.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని సిట్ చీఫ్ బ్రిజ్లాల్ వెల్లడించారు. త్వరలోనే సిట్ టీమ్ సమావేశం ఉంటుందని సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్లాల్ తెలిపారు. ఈలోపు ప్రాథమిక సమాచారాన్ని విశ్లేషిస్తామని పేర్కొన్నారు. గతంలో నమోదైన 13 కేసుల వివరాలతో పాటు అక్రమ రవాణా అనుమతుల పత్రాలను పరిశీలిస్తామని చెప్పారు. తొందరపడి హడావుడి చేయాల్సిన అవసరం లేదన్నారు. సమగ్ర విచారణ జరిపి వివరాలు అందిస్తామని పేర్కొన్నారు.



# వైసీపీ బాధ్యతలను విజయమ్మకు అప్పగించాలి.. వాసిరెడ్డి పద్మ కీలక సూచన




**హైదరాబాద్:**వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శలు గుప్పించారు. విజయసాయి చీప్ ట్వీట్స్ పెట్టడం సరికాదని ఆమె విమర్శించారు. సీపోర్టు అక్రమాలు, రేషన్ మాఫియాను తప్పుదారి పట్టించడం కోసమే ఆయన ట్వీట్స్ చేస్తున్నారని అన్నారు. ఇలాగే ఉంటే వచ్చేసరి వైసీపీకి 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు.ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ.. శనివారం ఉదయం విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విజయసాయి సలహాతోనే వైసీపీ ఓటమి పాలైందని ఆరోపించారు. వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలని సూచించారు.ఇటీవల వాసిరెడ్డి పద్మ వైసీపీని వీడారు. ఆ సమయంలో వైసీపీ చీఫ్ వైఎస్ జగన్పై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికోసం జగన్ ఇప్పుడు గుడ్బుక్, ప్రమోషన్లు అని అంటున్నారని వాసిరెడ్డి పద్మ చెప్పారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది గుడ్బుక్ కాదు.. గుండె బుక్ అని స్పష్టం చేశారు. వారికి ప్రమోషన్లు అనే పదం వాడటానికి రాజకీయ పార్టీ వ్యాపార కంపెనీ కాదు అని అన్నారు. ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు.

# రక్షణ శాఖ సహాయ మంత్రికి బెదిరింపు.. 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్

**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ మొబైల్ ఫోన్కు బెదిరింపు మెసేజ్ వచ్చింది. ఆగంతకులు రూ.50 లక్షలు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి సంజయ్ సేథ్ దీని గురించి ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం రూ. 50 లక్షల దోపిడీకి సంబంధించిన బెదిరింపు సందేశం వచ్చిందని ఆయన ధృవీకరించారు. ఆ వెంటనే ఢిల్లీ సీనియర్ పోలీస్ అధికారిని కలిసి దీని గురించి చెప్పానన్నారు. డీసీపీ, ఇతర సీనియర్ పోలీస్ అధికారులు ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్నారని శనివారం వెల్లడించారు. అలాగే జార?ండ్ డీజీపీ అనురాగ్ గుప్తాతో కూడా స్వయంగా మాట్లాడి ఫిర్యాదు చేసినట్లు వివరించారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ.. విజయవాడ హైవేపై సినీ ఫక్కీలో చేజింగ్..



**హైదరాబాద్:** హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు.అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

## అజిత్ పవార్‌కు బిగ్ రిలీఫ్.. బినామీ కేసులో సీజ్ చేసిన ఆస్తులు విడుదల



**హైదరాబాద్:**డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే అజిత్ పవార్ భారీ ఊరట లభించింది. గతంలో సీజ్ చేసిన కోట్ల విలువైన బినామీ ఆస్తులను ఆదాయపన్ను శాఖ తాజాగా క్లియర్ చేసిందిఅజిత్ పవార్, అతని కుటుంబ సభ్యులు బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను ఆదాయ పన్నుశాఖ (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్)కు చెందిన బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక అప్పీలెట్ ట్రిబునల్ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఊరట కల్పించింది.కాగా, బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై 2021 అక్టోబర్ 7న అజిత్ పవార్‌కు చెందిన సుమారు 1000 కోట్ల ఆస్తులను ఆదాయపన్ను శాఖ సీజ్ చేసిన విషయం తెలిసిందే. ముంబైలోని నారీమన్ పాయింట్ వద్ద ఉన్న నిర్మల్ టవర్‌తో పాటు మొత్తం ఐదు ప్రాపర్టీలను ఐటీ శాఖకు అటాచ్ చేసింది. వాటిలో నిర్మల్ టవర్‌తోపాటు సతారాలోని షుగర్ ఫ్యాక్టరీ, ఢిల్లీలోని ఫ్లాట్, గోవాలోని రిసార్ట్ సహా పలు ఆస్తులు ఉన్నాయి. బినామీ ప్రాపర్టీల లబ్ధిదారుల్లో అజిత్ పవార్, ఆయన కుటుంబం ఉన్నట్లు ఆదాయపన్ను శాఖ అధికారులు అప్పుడు ఓ ప్రకటనలో తెలిపారు. అజిత్ ఫ్యామిలీపై యాంటీ బినామీ చట్టం కింద కేసు బుక్ చేశారు. అజిత్ తన ఆస్తులను న్యాయమైన పద్ధతిలో ఆర్జించలేదని ఐటీశాఖ తెలిపింది. అయితే తనకు లింకు ఉన్న అన్ని సంస్థలు క్రమ పద్ధతిలో పన్నులు చెల్లించినట్లు అజిత్ పవార్ చెప్పారు. ప్రతి ఏడాది పన్నులు చెల్లిస్తామని, ఆర్థిక మంత్రి అయినప్పటి నుంచి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నానని, తనతో లింకున్న అన్ని కంపెనీలు పన్నులు వెల్లడించారు.

## ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసిన మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంలు



**హైదరాబాద్:**ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసి ందే. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే అజిత్ పవార్ కూడా ప్రమాణం చేశారు.

ఈ నేపథ్యంలో మహారాష్ట్ర శాసనసభ ఇవాళ ప్రత్యేకంగా సమావేశమైంది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎంలతోపాటు ఎమ్మెల్యేలంతా శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు విధాన్ భవన్ కాంప్లెక్స్ ఆవరణలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి సీఎం, డిప్యూటీ సీఎంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

## నిజామాబాద్‌లో ఘనంగా నమస్తే తెలంగాణ ఆటో షో



**నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నమస్తే తెలంగాణ–తెలంగాణ టుడే ఆటో షో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ హాజరయ్యారు. ఎస్బీఐ డీజీఎం బిజయ్ కుమార్ సాహూ, యూబీఐ ఏజీఎం ప్రవీణ్ వేణుగోపాలన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో 4వ ఎడిషన్ ఆటో షో మొదలవడం పట్ల అతిథులు హర్షం వ్యక్తం చేశారు. నగరవాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ఆటో షో దిగ్విజయం కావాలని వారంతా ఆకాంక్షించారు. మొత్తం 17 స్టాళ్లను ఏర్పాటు చేశారు.ఔత్సాహిక కొనుగోలుదారులందరికీ అన్ని రకాల వాహనాలను ఒకే వేదికపై అందించాలన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' గత మూడేండ్లుగా దిగ్విజయవంతంగా ఆటో షోను నిర్వహిస్తున్నది. ప్రజల స్పందనను స్ఫూర్తిగా తీసుకుని మరోసారి వాహన ప్రదర్శనకు ఏర్పాట్లు చేసింది. శని, ఆదివారాల్లో ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ఆటో షోకు వచ్చే సందర్శకులకు ప్రవేశం ఉచితం. కాలానుగుణంగా వస్తున్న మార్పులతో పాటు వాహనదారుల అభిరుచికి అనుగుణంగా మార్కెట్‌లోకి వస్తున్న అధునాతన వాహనాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచనున్నారు. అలాగే, వాహనాల కొనుగోలుకు అవసరమైన లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కూడా ఇక్కడ కొలువుదీరనున్నాయి. కియా, మారుతి, నిస్సాన్, హ్యుండాయ్, నెక్సా, టాటా, రాయల్ ఎన్‌ఫీల్డ్, హీరో, హోండా, టీవీఎస్, ఏథార్, చేతక్ తదితర కంపెనీలు షోలో పాల్గొంటున్నాయి. యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా సందర్శకుల కోసం ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేశాయి.

## ఎంవీఏకు షాక్.. కూటమి నుంచి వైదొలగిన సమాజ్‌వాదీ పార్టీ



**ముంబై:** మహారాష్ట్రలో ప్రతిపక్షమైన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) షాక్ ఇచ్చింది. ఆ కూటమి నుంచి వైదొలగాలని నిర్ణయించింది. ఎస్పీ ఎమ్మెల్యే అబూ అజ్మీ శనివారం ఈ విషయాన్ని ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన (యూబీటీ) ఓడిన తర్వాత 'హిందుత్వ ఎజెండా'ను అవలంబించిందని ఆయన ఆరోపించారు.కాగా, సీట్ షేరింగ్ సమయంలో, ఆ తర్వాత ప్రచారంలో కూడా ఎంవీఏలో సమన్వయం లేదని మహారాష్ట్ర ఎస్పీ అధ్యక్షుడైన అబూ అజ్మీ విమర్శించారు. 'అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అంతర్గత సమావేశంలో హిందుత్వ ఎజెండాను దూకుడుగా కొనసాగించాలని తన నాయకులు, పార్టీ కార్యకర్తలకు చెప్పారు. డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుకూలంగా ఆ పార్టీ సోషల్ మీడియాలో సందేశాన్ని పోస్ట్ చేసింది.

# అయ్యప్ప భక్తులకు మరో అప్డేట్ శబరిమలకు మరో 22 ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్:**అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడపుతుండగా తాజాగా మరో 22 స్పెషల్ ట్రైన్స్ ను ప్రకటించింది. వేర్వేరు స్టేషన్ల నుంచి శమరిమలకు 22 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొంది.డిసెంబర్ 13 నుంచి జనవరి 26 వరకు%ఇందులో కొన్ని ప్రత్యేక రైళ్లు కాచిగూడ, హైదరాబాద్, సిర్పూర్ కాగజ్ నగర్ స్టేషన్ల నుంచి ఉన్నాయి. డిసెంబర్ 13 నుంచి జనవరి 26 వరకు ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు తాజా ప్రకటనలో పేర్కొన్నారు.నాందేడ్ – కొల్లా మధ్య జనవరి 3,10 తేదీల్లో స్పెషల్ ట్రైన్ ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఇక కొల్లాం నుంచి నాందేడ్ కు జనవరి 5, 12 తేదీల్లో మరో ట్రైన్ ను నడపనున్నట్లు పేర్కొన్నారు. ఇక సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి కొల్లాంకు జనవరి 17, 24 తేదీల్లో ప్రత్యేక రైలు వెళ్తుందని ప్రకటించారు. అంతేకాకుండా కొల్లాం నుంచి సిర్పూర్ కాగజ్ నగర్ కు జనవరి 19, 26 తేదీల్లో మరో స్పెషల్ ట్రైన్ ఉంటుందని వివరించారు.¬ హైదరాబాద్ నుంచి కొట్టాయంకు డిసెంబర్ 13వ తేదీ స్పెషల్ ట్రైన్ ఉంటుంది. కొట్టాయం నుంచి సికింద్రాబాద్ కు డిసెంబర్ 14వ తేదీన మరో రైలు అందుబాటులోకి వస్తుంది. అంతేకాకుండా హైదరాబాద్ – కొట్టాయం మధ్య డిసెంబర్ 20,27 తేదీల్లో స్పెషల్ ట్రైన్ ఉంటుంది. కొట్టాయం – హైదరాబాద్ మధ్య డిసెంబర్ 21, 28 తేదీల్లో ప్రత్యేక రైలు



నడవనుంది.డిసెంబర్ 8, 15,22,29 తేదీల్లో కాచిగూడ స్టేషన్ నుంచి కొట్టాయంకు ప్రత్యేక రైలు వెళ్తుంది. డిసెంబర్ 9,16,23,30 తేదీల్లో కొట్టాయం నుంచి కాచిగూడ స్టేషన్ కు ప్రత్యేక రైళ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.మౌలాలి, నర్సాపూర్ స్టేషన్ల నుంచి స్పెషల్ ట్రైన్స్ :అయ్యప్ప భక్తుల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లపై మరో ప్రకటన చేసింది. వేర్వేరు స్టేషన్ల నుంచి శమరిమల 28 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఇందులో కొన్ని మౌలాలి నుంచి, మరికొన్ని కాచిగూడ, నర్సాపూర్ నుంచి ఉన్నాయి. ఈ ప్రత్యేక రైళ్లకు సంబంధించిన బుకింగ్స్ శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి.మౌలాలి రైల్వే స్టేషన్ నుంచి – కొల్లాంకు డిసెంబరు 11,18,25 తేదీల్లో ప్రత్యేక రైలు (ట్రైన్ నెంబర్ 07193) బయల్దేరుతుంది. ఇక కొల్లంనుంచి మౌలాలికి(ట్రైన్ నెంబర్ 07194) కూడా ప్రత్యేక రైలు ఉంటుంది. ఇది డిసెంబర్ 13,20,27 తేదీల్లో రాకపోకలు సాగిస్తుంది.అంతేకాకుండా మాలౌలి నుంచి కొల్లాంకు (07149) డిసెంబర్ 14,21,28 తేదీల్లో ట్రైన్ ఉంటుంది. ఇక కొల్లం నుంచి మౌలాలికి (07150) కూడా ట్రైన్ బయల్దేరుతుంది. ఇది డిసెంబర్ 16,23,30 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఆయా తేదీల్లో ఈ ట్రైన్ కొల్లాం నుంచి మధ్యాహ్నం 02,.30 గంటలకు బయల్దేరి... మరునాడు ఉదయం 09. 50 గంటలకు మౌలాలి చేరుకుంటుంది.ఇక కాచిగూడ నుంచి కొట్టాయంకు ప్రత్యేక రైలును ప్రకటించింది దక్షిణ మధ్య రైల్వే. ఈ ట్రైన్ జనవరి 2,9,16,23 తేదీల్లో రాకపోకలు సాగిస్తుంది. ఇక కొట్టాయం నుంచి కాచిగూడకు కూడా ట్రైన్ ఉంటుంది. ఇది జనవరి 3,10,17,24 తేదీల్లో అందుబాటులో ఉంటుంది.ఏరోవైపు ఏపీలోని కాకినాడ టౌన్ నుంచి కొల్లాంకు స్పెషల్ ట్రైన్ ను ప్రకటించారు. ఈ ట్రైన్ జనవరి 6, 13 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. కొల్లాం నుంచి కాకినాడ టౌన్ కు జనవరి 8,15 తేదీల్లో మరో ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇక నర్సాపూర్ నుంచి కొల్లంకు కూడా స్పెషల్ ట్రైన్స్ నడవనున్నాయి. జనవరి 20, 27 తేదీల్లో రాకపోకలు సాగిస్తాయి. కొల్లాం నుంచి నర్సాపూర్ కు జనవరి 22, 29 తేదీల్లో ట్రైన్ ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది.

# లేటెస్ట్ ఎలక్ట్రిక్ కారు 'మహీంద్రా బీఈ 6ఈ' పేరు మార్చిన మహీంద్రా

**హైదరాబాద్:**'6ఈ' నేమ్ ట్యాగ్ కోసం విమానయాన సంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ పోటీ పడటంతో ఇటీవల లాంచ్ చేసిన 'బీఈ 6ఈ'ను 'బీఈ 6'గా మారుస్తున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్ర సంస్థ శనివారం ప్రకటించింది. ఆ బ్రాండ్ పై తమకు హక్కులు ఉన్నప్పటికీ.. "దృష్టి మరల్చే, అనవసరమైన సంఘర్షణకు" పాల్పడటానికి ఇష్టపడటం లేదని, అందువల్ల 'బీఈ 6ఈ'ను 'బీఈ 6'గా మారుస్తున్నట్లు మహీంద్రా పేర్కొంది.న్యాయ పోరాటం కొనసాగుతుంది..ఈ విషయంపై కోర్టులో న్యాయ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని మహీంద్రా స్పష్టం చేసింది. బీఈ 6ఈ బ్రాండ్ నేమ్ పై తమ హక్కును రిజర్వ్ చేస్తామని మహీంద్రా తన ప్రకటనలో పేర్కొంది.ఇండిగో వాదన నిరాధారమైనదని, సవాలు చేయకపోతే ఆల్ఫా–న్యూమరిక్ 2–అక్షరాల మార్కులపై గుత్తాధిపత్యానికి అనారోగ్యకరమైన ఉదాహరణను ఏర్పరుస్తుందని మహీంద్రా పేర్కొంది.మహీంద్రా బీఈ 6ఈ: ట్రేడ్ మార్క్ అప్లైడ్‌మహీంద్రా తన ఎలక్ట్రిక్ ఆధారిత ఎస్ యూవీ పోర్ట్ ఫోలియోలో భాగంగా 'బీఈ 6ఈ' కోసం క్లాస్ 12 (వాహనాలు) కింద ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది. క్లాస్ 12లో 'బీఈ' అనే మార్క్ ఇప్పటికే మహీంద్రా వద్ద రిజిస్టర్ అయి ఉంది. ఇది బీఈ 6ఈకి దిగువన ఉన్న 'బోర్న్ ఎలక్ట్రిక్' ప్లాట్ ఫామ్ ను సూచిస్తుంది.మహీంద్రా బీఈ 6ఈమహీంద్రా బీఈ 6ఈ మహీంద్రా ఐఎన్ జీఎల్ వో ఆర్కిటెక్చర్ పై నిర్మించబడింది. ఇది 59 కిలోవాట్ లేదా 79 కిలోవాట్ అనే రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్స్ తో వస్తుంది. ఈ ప్యాక్ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ కెమిస్ట్రీని కలిగి ఉంది. ఈ బ్యాటరీ ప్యాక్ లను మహీంద్రా 175 కిలోవాట్ డిసి ఫాస్ట్ ఛార్జర్ ను ఉపయోగించి కేవలం 20 నిమిషాల్లో 20 శాతం నుండి 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చు. ఇందులో 79 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ 682 కిలోమీటర్ల పరిధిని అందిస్తుందని మహీంద్రా సంస్థ పేర్కొంది. చిన్న బ్యాటరీ ప్యాక్ 228 బిహెచ్ పి శక్తిని, పెద్ద 79




కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ వెర్షన్ 278 బిహెచ్ పిని ఉత్పత్తి చేస్తుంది. రెండు వెర్షన్లు 380 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తాయి. వీటిలో 16–స్పీకర్ మ్యూజిక్ సిస్టమ్, ఆటోమేటిక్ పార్కింగ్ ఫంక్షనాలిటీ, ఎడిఎఎస్ సూట్, 360–డిగ్రీ కెమెరా, డ్రైవర్ డిస్ప్లే, ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ కోసం రెండు 12.3–అంగుళాల డిస్ప్లేలు ఈ ఎస్యూవీ యొక్క ఇతర ఫీచర్లు.

# క్రెడిట్ కార్డును సరిగ్గా వాడితే సంవత్సరానికి రూ. 50 వేలు సేవ్ చేయొచ్చు.. ఎలాగంటారా?

**హైదరాబాద్:** ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో భారత్ వాటా 46 శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1.6 కోట్ల కొత్త క్రెడిట్ కార్డులు జారీ అయ్యాయి. అయితే 97 శాతం మంది భారతీయులకు ఇంకా క్రెడిట్ కార్డులు అందుబాటులో లేవు. క్రెడిట్ కార్డుల ద్వారా నెలవారీ ఖర్చులలో దాదాపు 7% వరకు ఆదా చేయవచ్చు.క్రెడిట్ కార్డు వివరాలు క్రెడిట్ కార్డును సరిగ్గా ఉపయోగిస్తే, సంవత్సరానికి రూ .50,000 కంటే ఎక్కువ ఆదా చేయవచ్చు. ప్రస్తుతం భారతదేశంలో క్రెడిట్ కార్డులను జారీ చేసే సంస్థల సంఖ్య 31 ఉన్నాయి. ఇవి తమ కార్డుల ద్వారా వినియోగదారులకు వివిధ ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఒక్క ఎస్బీఐ పోర్ట్ ఫోలియోలోనే 72 క్రెడిట్ కార్డులు ఉన్నాయి. అందువల్ల, మీకు బాగా సరిపోయే కార్డును ఎంచుకోవడం చాలా కష్టం. అయితే, 'ఫినాలజీ సెలెక్ట్' లో మొత్తం 90o టాప్ క్రెడిట్ కార్డు విశ్లేషణ లభిస్తుంది.క్రెడిట్ కార్డులు అంటే ఏమిటి?క్రెడిట్ కార్డు అనేది కొనుగోళ్లు లేదా చెల్లింపులు చేయడానికి మీకు డబ్బును ముందస్తుగా అప్పుగా ఇచ్చే ఒక ఆర్థిక సాధనం. ఈ కార్డు ద్వారా వివిధ వస్తువులను ఇప్పుడు కొనుగోలు చేసి, నిర్ణీత సమయం తరువాత ఆ మొత్తాన్ని చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. సాధారణంగా ఒక నెల లేదా 45 రోజుల లోపు రీ పేమెంట్ చేయాల్సి ఉంటుంది. కొనుగోళ్లపై క్యాష్ బ్యాక్, ఈజీ ఈఎంఐ తదితర ప్రయోజనాలు కూడా ఉంటాయి.క్రెడిట్ కార్డు వల్ల లాభాలు

క్రెడిట్ హిస్టరీని బిల్డింగ్ చేయడం: క్రెడిట్ కార్డును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, సకాలంలో చెల్లింపులు చేయడం వల్ల 300 నుండి 900 వరకు క్రెడిట్ స్కోర్ ను పొందవచ్చు.ఎమర్జెన్సీ ఫైనాన్షియల్ సపోర్ట్: ఇది అత్యవసర పరిస్థితుల్లో నిధులను త్వరగా పొందడానికి వీలు కల్పిస్తుంది. ఇది ఊహించని ఖర్చులను కవర్ చేసే సామర్థ్యాన్ని ఇస్తుంది. తద్వారా ఆర్థికంగా మరింత సురక్షితంగా ఉండటానికి మీకు సహాయపడుతుంది.రివార్డులు, క్యాష్ బ్యాక్: క్యాష్ బ్యాక్స్, ఈజీ ఈఎంఐ, బ్రాండ్ డిస్కౌంట్స్, ఇతర ప్రయోజనాలను అందిస్తుంది.

సౌలభ్యం, భద్రత: క్రెడిట్ కార్డుల ద్వారా లావాదేవీలు జరపడం సురక్షితం, సులభం. రీపేమెంట్ కు సమయం లభిస్తుంది. ఫ్లెక్సిబుల్ పేమెంట్ ఆప్షన్స్: బీఎన్పీఎల్ వంటి ఫీచర్లతో 90 రోజుల వరకు వడ్డీ లేని పీరియడ్స్, ఫ్లెక్సిబుల్ రీపేమెంట్ ప్లాన్లను ఆస్వాదించవచ్చు.డిస్కౌంట్లు, స్పెషల్ ఆఫర్లు: క్రెడిట్ కార్డులతో డబ్బులు ఖర్చు చేస్తే రివార్డులు లభిస్తాయి. ఉదాహరణకు, అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఆఫర్లు:ప్రైమ్ సభ్యులకు అమెజాన్ కొనుగోళ్లపై 5% క్యాష్




బ్యాక్‌సభ్యులు కాని వారికి 3% క్యాష్ బ్యాక్100 మందికి పైగా భాగస్వామ్య వ్యాపారులకు 2% క్యాష్ బ్యాక్7. ట్రావెల్ బెనిఫిట్స్: ట్రావెల్ క్రెడిట్ కార్డు మీ ప్రయాణ అనుభవాన్ని గొప్పగా చేస్తుంది. ఉదాహరణకు, ఎయిర్ ఇండియా ఎస్బీఐ సిగ్నేచర్ క్రెడిట్ కార్డులో చేరినప్పుడు ఎయిర్ మైల్స్ లో రూ .20 వేల విలువైన రివార్డ్ పాయింట్లను అందిస్తుంది.సరైన క్రెడిట్ కార్డును గుర్తించడం ఎలా?సరైన క్రెడిట్ కార్డును కనుగొనడం అనుకున్నంత కష్టం కాదు. మీకు బాగా సరిపోయేదాన్ని కనుగొనడానికి ఈ స్టెప్స్ తీసుకోండి.దశ 1: మీ క్రెడిట్ స్కోరును తనిఖీ చేయండి 700 కంటే ఎక్కువ స్కోరు సాధారణంగా మంచిదిగా పరిగణించబడుతుంది. మీ సిబిల్ స్కోర్ 750 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీకు నచ్చిన క్రెడిట్ కార్డు పొందవచ్చు.దశ 2: మీకు ఏ రకమైన కార్డు అవసరమో గుర్తించండిక్రెడిట్ కార్డులు వివిధ రకాల ప్రయోజనాలను అందిస్తాయి, వీటిలో:ఏడాదికి రూ. 50 వేల వరకు ఆదామీ క్రెడిట్ కార్డును జాగ్రత్తగా ఉపయోగించడం ద్వారా, మీరు ప్రతి నెలా వేలాది రూపాయలను ఆదా చేయవచ్చు. అయితే, ఈ ప్రయోజనాలు ఖర్చుతో వస్తాయని గుర్తుంచుకోవడం ముఖ్యం. అందుకే, మీరు ఎంపిక చేసుకునే ముందు, మీరు కొంత పరిశోధన చేయాలి. మీరు చేసే ప్రతీ ఖర్చును ముందుగా ఏ క్రెడిట్ కార్డు ద్వారా చేస్తే అత్యధిక రివార్డులు వస్తాయో అంచనా వేయాలి. తదనుగుణంగా ఖర్చు చేయాలి. అయితే, క్రెడిట్ కార్డు అందించే ప్రయోజనాల కోసం అనవసర ఖర్చులు మాత్రం చేయకండి.

# గుర్రంపోడు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు



**గుర్రంపోడు : డిసెంబర్:07** :గుర్రంపోడు బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు గారి ఆధ్వర్యంలో నేడు నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటనను అడ్డుకునేందుకు బయలుదేరిన గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను అడ్డుకొని ముందస్తు అరెస్టు చేసిన గుర్రంపూడ్ మండల పోలీసులు

ఈ సందర్భంగా అట్లేఆస్ట్ రావు మాట్లాడుతూ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు. పరిపాలన చేతకాక బి ఆర్ఎస్ నాయకుల పై విమర్శలు తప్ప సంవత్సర కాలంలో ప్రజలకు చేసినది ఏమీ లేదు.పోలీసులను అడ్డుపెట్టుకొని విపక్షాల గొంతు నొక్కుతున్నారుని విమర్శించారు.అరెస్టు అయిన వారిలో మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, కామల్ల రాములు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న గౌడ్,షేక్ సిరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, వెలుగు శంకర్,ఆవుల కృష్ణ,వనమాల మహేందర్, మేడి లింగయ్య,కొండ్రాపల్లీ గిరి,జెల్ల లింగయ్య, మామిడి గిరి,సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపులు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 07.** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా దరంపల్లి గ్రామానికి చెందిన గుర్లె నారాయణ కుమారుడు గుర్లె నితిన్ అనే 20 స%శీ%"యువకుడుగత ఆదివారం రోజున బైక్ పై వెళుతున్న క్రమంలో బోధంపల్లి గ్రామ సమీపంలో అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో బ్రెన్ లో బ్లెడ్ క్లాట్ అయి కోమాలో వెళ్ళిపోయాడు.ప్రస్తుతం మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. ఇప్పటికీ 3లక్షల రూపాయలు ఖర్చు అయినవి. ఇంకా ఆరు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని వైద్యులు తెలిపారు.కావునా రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబంలో పుట్టిన నితిన్ అనే యువకున్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామూ.

తమకు తోచిన సహాయాన్ని అందించండి అని కోరుతున్నాము.పోన్ పే గూగుల్ పే 6300588326కావుడే సాయి కిరణ్ మరియు 6300155986 రాజు కొట్రంగిడబ్బా ఎక్స్ రోడ్

# భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ 68వ,వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

## జై భీమ్ నగర్ యూత్



**సిర్పూర్ టౌన్, డిసెంబర్ 7,**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని జై భీమ్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా! జై భీమ్నగర్ యూత్! పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం జై భీమ్ యూత్ నాయకులు మాట్లాడుతూ! భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహాను భావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించామని అన్నారు.

బాబాసాహెబ్ దళిత కుటుంబంలో జన్మించి దేశవ్యాప్తంగా మేధా వుల జాబితాలో మొట్ట మొదటి స్థానం సంపాదిం చారని అన్నారు. భారత దేశ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన ఘనీయులు భారత రాజా ్యంగ సృష్టికర్త ప్రపంచ మేధావి కులమతాల,బేధాలు లేకుండా సమానత్వం కొరకు పోరాడిన ఏకైకవ్యక్తి డాక్టర్ అంబే ద్కర్ అని అన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా దళిత సమాజం ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, వారు కల్పించిన రిజర్వేషన్ లను స్మరించుకుంటూ ప్రతి ఒక్క రూ రాజకీయాల్లోకి రావాల్సిన అత్యాసం ఎంతగానో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అంబేద్కర్ యువజన యూత్ సభ్యులు, వృ ద్ధులు,మ హిళలు,బాలిక లు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**అంబేద్కర్ అందరివాడు చిరస్మనీయుడు**

**ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ఘన సన్మానం**

**చదువు ద్వారానే భవిష్యత్తు నిర్మాణం**

**వర్ధంతి వేడుకలో పాల్గొన్న అఖిల పక్ష నాయకులు**

**చిలుకూరు : డిసెంబర్ 07,** :చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో షెడ్యూల్ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్,సిపిఐ, సిపిఎం,బిఎస్పీ పార్టీల నాయకులను ఆహ్వానించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరిగిందని, అంబేద్కర్ చిరస్మరణీయుడని, ప్రపంచ మేధావి అని, ప్రపంచ దేశాలు అంబేద్కర్ లాంటి మహానుభావుడు, మేధావి మా దగ్గర పుట్టలేదని ఎంతగానో ఆవేదన చెందుతున్నారని, ఆయన గొప్ప మేధావిగా ఆవిర్భవిండానికి చదువే ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు చదివి ప్రయోజకులు కావాలని, చదువు ద్వారా మాత్రమే ప్రపంచం యొక్క స్థితిగతులు మార్చగలరని అంబేద్కర్ నిరూపించారని వారు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులైన నెమ్మాది వెంకటేశ్వర్లు,రెమిడాల సైదులు,నెమ్మాది సతీష్ అభినందించి ఘనంగా సత్కరించినారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు గుండెపంగు వర కుమార్,బజ్జూరి వెంకటరెడ్డి,అక్కినేపల్లి జానకిరామాచారి,తాళ్ళూరి శ్రీనివాస్,వనపర్తి రామారావు,నాగటి చిన్న రాములు,బజ్జూరి రవీందర్ రెడ్డి,రెమిడాల ఆనందరావు,బిట్టు అజయ్,తమలపాకుల నరసింహరావు,నెమ్మాది ప్రభు, కత్తి సందీప్, రెమిడాల నవీన్, నెమ్మది దానియేల్, నెమ్మది రవి, ఇట్టిమల్ల మధు,కుడుముల కొండలు,వంగూరి రమేష్,కందరబోయిన రమేష్, బెజవాడ లక్ష్మీనారాయణ, పొరండ్ల వెంకన్న, రెవిడాల లింగయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సేవలో తీగల కృష్ణారెడ్డి



**ఎల్బీనగర్: డిసెంబర్ 07** :ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని శ్రీ హరిహర క్షేత్రాన్ని మహే శ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సంద ర్శించి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన తీగల కృష్ణారెడ్డిని దేవాలయ వ్యవస్థాపకులు, చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు. తీగల కృష్ణారెడ్డి వెంట శ్రీనివాస్ యాదవ్ స్వామి, దేవాలయ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు సాయం చేస్తున్న పసుపులేటి ట్రస్ట్ సరస్వతమ్మ



**కడప : డిసెంబర్ 7,** :ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న నిత్య వసర సరుకులు వారి కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పిస్తున్న పసుపులేటి సరస్వతమ్మ ట్రస్ట్. రాజంపేట కి చెందిన టిడిపి పార్టీ యువకుడు పసుపులేటి వినోద్ కుమార్. ఆపదలో తనకు ఎదురైన పరిస్థితి ఎవ్వరికి రాకూడదు అని మరి ఎవ్వరికి రాకూడదు అనుకున్నాడు. రాజంపేట టిడిపి పార్టీకి చెందిన యువకుడు పసుపులేటి వినోద్ కుమార్ ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మథర్ థెరిస్సా మాటల్ని స్ఫూర్తిగా తీసుకోని సేవా మార్గం లొకి అడుగుపెట్టాడు. అభాగ్యులకి అనాధలకి నిరాశ్రయులకు అన్నదానం కొరత వుండకూడదని దృఢసకల్పంతో, అన్నదానలు చేస్తూ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు పేరుతో పేద ప్రజలకి నిత్యావసర సరుకులు అందజేస్తున్నాడు. పేద ప్రజలకి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అన్నదాన జిల్లాగ మారుస్తాను అని అంటున్న కడప జిల్లా రాజంపేట కు చెందిన యువకుడి పై ప్రత్యేక కథనం. చిన్న వయసులోనే ఇంత పెద్ద మనసు ఉన్న ఈ వ్యక్తిని దేవుడు ఆయురారోగ్యాలతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుచున్నారు.పేద ప్రజలు అభాగ్యలు అనాధలు వృద్ధులు ఆ దేవున్ని కోరుకుంటున్నారు.

# లింగాపురం గ్రామంలో పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు



**చెన్నరావుపేట:7 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామంలో శనివా రం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పాడి పశువులకు ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక చెన్నారావుపేట ప్రాథమిక పశు వైద్య కేంద్రం అధికారి డా.జె.మంజిలాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్యశాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరంలో 124 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించి, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి.జహంగీర్, విఏ రాజు, గోపాలమిత్రులు కల్లేపు.ప్రసాద్, ఎ.రమేష్, బి.లక్ష్మీనారాయణ, సిహెచ్. ప్రసాద్, సిహెచ్.ప్రసాద్, బి.మధుకర్, కె.రాజకుమార్ పాడి రైతులు పాల్గొన్నారు.

# తడ్కల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సీఎం క్రీడ కప్,క్రీడల ప్రారంభంసీఎం క్రీడాకప్ క్రీడలను ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్



**సంగారెడ్డి,కంగ్టి,డిసెంబర్ 07** ::సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధి లోని తడ్కల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సీఎం క్రీడాకప్ క్రీడలను శనివారం పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్,పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామ్, కబడ్డీ,కోకో, వాలీబాల్,క్రీడలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం క్రీడా కప్,క్రీడలను నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు 14 సంవత్సరాల లోపు,18 సంవత్సరాల లోపు,విద్యార్థిని విద్యార్థులకు,క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదువుతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర దృఢత్వాన్ని, పెంపొందిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 14 18 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు మానసికంగా శారీరకంగా,ఎదగాలన్న సదుద్దేశంతో సీఎం క్రీడా కప్,క్రీడలను నిర్వహిస్తుందని అన్నారు.గ్రామ స్థాయి క్రీడలలో రాణించిన విద్యార్థిని విద్యార్థులు అంచలంచలుగా రాష్ట్ర స్థాయికి చేరుకొని సీఎం క్రీడా కప్,రాష్ట్రంలో రాణించి బహుమతిని సొంతం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# సూత్రాల స్వామి తల్లి మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన తాండ్ర సదానందం



**ఓదెల : డిసెంబర్ 7** :ఓదెల మండల కేంద్రంలోని సిపిఐ ఓదెల గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ సూత్రాల స్వామి తల్లి మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమా లవేసి శ్రద్ధాంజలి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం మరియు సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య ఓదెల మండల మాజీ మండల కార్యదర్శి కామ్రేడ్ రంగు శంకర్, పొత్కపల్లిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి సమ్మట నాగేందర్ హరిపురం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య తదితరులు శ్రద్ధాంజలి తెలియజేయడం జరిగింది.

# ఉత్సాహంలా మెగా పేరెంట్స్ మీటింగ్



**విజయనగరం జిల్లా, మెంటాడ, డిసెంబర్ 7,** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మరో మెట్టు ముందుకు సాగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మండలంలో అన్ని పాఠశాలలో ఉత్సాహంలా నిర్వహించారు. మండలంలో గల పెద్ద మేడపల్లి ఏపీ మోడల్ స్కూల్ జిల్లా పరిషత్ హై స్కూల్ డిపిఈపి స్కూల్ ఎంపీపీ రెగ్యులర్ స్కూల్ ఎంపీపీ పాఠశాలల్లో ఆత్మీయ సమావేశం సందర్భముగా ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు, జడ్పీహెచ్ స్కూల్ శ్రీనివాసరావు,డి పి ఈ పి స్కూల్ కళ్యాణి, ఎంపీపీ స్కూల్ పైడ్రాజు, పెద్దచామలాపల్లి ఎంపీపిస్కూల్ రాజ్యలక్ష్మి తదితర ప్రధానోపాధ్యాయులు, ఎంపీటీసీ రెడ్డి ఎర్రినాయుడు, బాయి అప్పారావు, బొడ్డు బుచ్చియ్య, పాసిల అప్పలనాయుడు, పూడిచంద్రునాయుడు, తదితర ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల కలయికతో కనిపించని అనేక సమస్యలకు లోపాలకు అడ్డుకట్ట వేయటానికి మంచి కార్యక్రమమని సమావేశాన్ని గూర్చి మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లలు ఎవరెవరితో స్నేహాలు చేస్తున్నారు వారి అలవాట్లు వారి మానసిక స్థితి తదితర విషయాలలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప ఆస్తి ఏదైనా ఉంది అంటే అది విలువలతో కూడిన విద్యనని తెలిపారు. ఉపాధ్యాయులతో సరి సమానంగా తల్లిదండ్రులు వారు వారి ఇళ్ళ దగ్గర గురువు పాత్ర పోషించవలసిందని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల విధులు పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే తల్లిదండ్రులు విద్యా కమిటీ సహకారంతో వారిని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ నుండి కానిస్టేబుల్ కే అప్పన్న సైబర్ క్రైమ్, డ్రగ్స్ వినియోగం పై పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వ హించి బహుమతులు అందజేసి వారిలో నూతన ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని కల్పించారు. ఈ కార్య్ర కమము విషయమై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రెడ్డి ఉమామహేశ్వరరావు, హరి బంగార్రాజు , చందక సూర్యారావు, విద్యా కమి టీ చైర్మన్లు కమిటీ మెంబర్లు ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్పేట్ రేంజ్ లో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఫారెస్ట్ ఫోర్స్ హెడ్ ఆర్. కె. దోబ్రియాల్. పర్యటన



**పెంచికల్ పేట్ :డిసెంబర్ 07,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ డివిజన్ పెంచికల్ పేట్ రేంజ్ పరి ధిలో పర్యటనలో భాగంగా కొండపల్లి అట వీ ప్రాంతం, పెంచికలపేట బీట్ లో గల బోల్ మెత్తం గడ్డి క్షేత్రం, టైగర్ మ్యుమెంట్ ఏరియా, గుండెపల్లి బేస్ క్యాంప్ మరియు పాలరాపు గుట్ట ప్రసిద్ధ రాబందుల ఆవా సాలు పరిశీ లించడం జరిగింది. ఈ కార్యక్రమంలోస్టేట్ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ ఏలూసింగ్ మేరు, జిల్లా అటవి అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ కాగజ్ నగర్ డివిజన్ అధికారి వినయ్ కుమార్ సాహు ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ డి ఓ వేణుబాబు. పెంచికల్పేట్ అటవీ క్షేత్ర అధికారి అ నిల్ కు మా ర్.ఫ్ల యింగ్ స్క్వాడ్ ఎఫ్ ఆర్ ఓ రమాదేవి, డి ఆర్ వో లు జమీల్ అహ్మద్, అబ్దుల్ ము సావీర్, ఎఫ్ ఎస్ ఓ లు వేణుగోపాల్ అస్మా జగన్మోహన్ గౌడ్ మరియు అటవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గత పాలకులు ఆర్థిక వనరులను అమ్ముకున్నారు



**కూకట్ పల్లిబీ డిసెంబర్ 07,**తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఆర్థిక వనరులను అన్ని అమ్మి ప్రభుత్వాన్ని నడపడమే కాకుండా వాళ్ళ కుటుంబాల కు చెందిన బినామీల పేర్ల మీద మార్చేసారని ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత మండిపడ్డారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని కేపి. హెచ్.బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య చైర్మన్ సుజాత హాజరై సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పాటు చేసిన అభివృద్ధికి సంబంధించి బ్రోచర్లను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తుంటే ప్రతిపక్షానికి గుండెల్లో వణుకు పుడుతుందని అందుకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు

# హనుమంతుడి సేవలో రాజ్ కుమార్ రెడ్డి బైరంకొండలో ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు



**నారాయణపేట: డిసెంబర్ 07:**నారాయణపేట జిల్లా బైరంకొండ గ్రామంలో ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మహోత్సవాలను పురస్కరించుకొని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవాలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో నిర్వాహకులు స్వాగతం పలికారు. దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి పండుగలను వైభవంగా నిర్వహించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సాలూరు శ్రీ దేశమాంబ తల్లి దేవస్థానం కు భక్తుల వితరణ



**మన్యం పార్వతీపురం జిల్లా,సాలూరు,డిసెంబరు 7** శ్రీ మాత్రే నమః శ్రీ వేంకటేశ్వర కాలని నందు శ్రీ దేశమంబ తల్లి దేవస్థానం నందు సుబ్రమణ్య షష్టి ఉత్సవాలలో భాగం గా నిర్వహించే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి శ్రీ ఘణ సాయి జ్యూయలర్స్ అధినేత సూతాపల్లి వీర వెంకటరావు, రమా దంపతులు, వారి సంతానం ఝాన్సి,హేమంత్ కలిసి శఠగోపం, ఉద్దరణి,పంచపాత్ర,250 గ్రాముల వెండి సమర్పించుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు: డిసెంబర్:07** : ప్రతినిధి శివారెడ్డి గుర్రంపోడు మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన మల్లోజు నాగార్జునా చారి అయ్యప్ప మాల ధారణ చేసి మండల దీక్ష పూర్తి చేసుకొని శబరి యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా శనివారం హైదరాబాదులోని శివాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పాల్గొని అయ్యప్ప పాద నమస్కారం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,అందరూ వారికున్న సమయంలో కొంత సమయాన్ని దైవారాధనకు ఉపయోగించాలని, అయ్యప్ప స్వాములు వారి శబరిమల యాత్ర చేసి హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని దర్శించుకొని వారి యాత్రను విజయవంతంగా ముగించుకొని రావాలని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసి ఏడాది అవుతున్న సందర్భంగా స్వీట్ల పంపిణీ



**ఓదెల : డిసెంబర్ 7 :** ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసి ఈరోజుకు ఏడాది అవుతున్న సందర్భంగా ఓదెల మండల ఎమ్మార్వో కార్యాలయంలో స్వీట్ల పంపిణీ చేసి ఎమ్మార్వో స్వీటు తినిపించడం జరిగింది పెద్దపెల్లి మాజీ ఏఎంసి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ జిల్లా మంత్రి శ్రీధర్ బాబు పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో వారి కృషితో సంవత్సర కాలం పాటు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగింది రైతులకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ విద్యుత్ 500 కే గ్యాస్ కనెక్షన్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఈ సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాల భర్తీల గురుకులంలో 40% డైట్ చార్జీలు ఆరోగ్యశ్రీ 10 లక్షలు రైతుకు 500 బోనస్ ఒక క్వింటాల్కు సన్న వడ్లు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు రూపు నారాయణపేట 80 కోట్లతో మానేరు బ్రిడ్జి నిర్మాణం కోసం జమ్మికుంట ఓదెల మండలాలకు రాకపోకలకు ఎంతో దగ్గర సౌకర్యం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కృషి మరువలేము ఓదెల మండలంలో రోడ్ల సౌకర్యంతో పాటు రైతులకు కటింగ్ లేకుండా వడ్ల సౌకర్యం చేయించడం జరిగింది చేయించడం జరిగింది బీసీ కులగనన చేయడం వలన ఎంతో మందికి లాభం జరిగింది ఈ కార్యక్రమంలో వంగ రవీందర్,కొప్పుల సత్యం, ఆవుల ముత్తయ్య,పలకల కరుణాకర్ రెడ్డి,మిట్టపల్లి మహేందర్,శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ చింతం కుమారస్వామి, నోముల మాధవరెడ్డి,వెంకన్న,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ దృష్టికి కాలని సమస్యలు



**భద్రాచలం: డిసెంబర్ 7 :** భద్రాచలం అయ్యప్ప కాలని వాసులు శనివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను కలిసి వారి సమస్యలు గురించి వివరించారు. కాలనీలో ఇంటింటి సర్వే గురి ంచి అలాగే కాలనీలో ఇళ్ళు తీసేస్తామని రెవి న్యూ అధికారులు కాలనీ గల్వాసులను భయాందోళనకు గురి చేస్తున్నారు అని తెలియజేశారు. మాకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కాకుండా ఇంటి స్థలము మంజూరు చేస్తే ఇళ్ళు నిర్మించుకుంటాము తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే నేను మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తొర్లికొండ వంశీ నియామకం




**నిజామాబాద్ రూరల్ : డిసెంబర్ 7** సమాచార హక్కు రక్షణ చట్ట ం - 2005 సొసైటీ నిజామాబాద్ రూ రల్ నియోజకవర్గం అధ్యక్షుడిగా కొండూరు గ్రామానికి చెందిన తొర్లికొండ వంశీ నియమించి అనంతరం నియామక పత్రాన్ని జిల్లా జాయింట్ సెక్రెటరీ చౌకీ వెంకటేష్ అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సహ చట్టం పైన అవగాహన కల్పించేందుకు కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం తొర్లికొండ వంశీ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, చట్టం పై గ్రామీణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సభ్యులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**సూర్యాపేట జిల్లా : డిసెంబర్ 7,** : మఠంపల్లి మండల కేంద్రంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులందరికి కనీసవేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని. సమగ్ర శిక్ష అన్ని విభాగాల ఉద్యోగులు రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని మండల రిసోర్స్ భవనం ముందు ధర్నా చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీ.ర్.పి.లో జోనస్ , కమల, నాగమణి మరియు పీటీ.ఐ.ఎస్.బాబు, వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల వారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు మాట్లాడూతూ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, సుప్రీం కోర్టు ఇచ్చి తీర్పు అనుగుణంగా సమాన వేతనం కల్పించాలన్నారు . రేగ్యులర్ చేస్తానన్న మాటను ఇచ్చిన హామినీ తీర్చాలన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే కఠిన చర్యలు కాగజ్ నగర్ టౌన్ సిఐ



**కాగజ్ నగర్ :డిసెంబర్ 07,** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు, మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడు తాయని హెచ్చరించారు. పోలీసులు శని వారం నైట్ పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం బుల్లెట్ బండిని గుర్తించి, ఇందులో భాగంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్ ని తొలగించి జరిమానా విధించారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది ఏమనగా ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై పోలీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని, అలాగే మెకానికులు కూడా ఎట్టి పరిస్థి తిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మా ర్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. సీఐ తెలియజేశారు.

# బాల్యవివాహాలు నిర్మూలన అందరిబాధ్యత



**నారాయణపేట జిల్లా: డిసెంబర్ 8,** జడ్పీహెచ్ఎస్ గుండుమాల్, గుండుమాల్ మండలం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ- జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, గుండుమాల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బాలికలను రక్షిద్దాంబాలికలను చదివిద్దాం' కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో- ఆర్డినేటర్ నర్సింహులు మాట్లాడుతూ బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహ నిర్మూలన జిల్లాగా మార్చుటకు మనమంతా కృషి చేయాలన్నారు.పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సభ్యులు నర్సింహులు, విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మధు సూదన్, సాయప్ప, స్రవంతి, అంభిభాయి, బాలకిష్టయ్య, లక్ష్మినారాయణ, వెంకటేష్, రాజు ,మనోహర్, కవిత, రజిత, మరియు సి ఆర్ పి దస్తయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

## రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**రాయపర్తి మండల విద్యుత్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**వర్ధన్నపేట ప్రతినిధి: డిసెంబర్ 7.**రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన మండల విద్యుత్ విస్తృత స్థాయి సమావేశలో ముఖ్య అతిధిగా పాల్గొని రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాయపర్తి.మండలంలోని గ్రామాల వారిగా రైతులనీ సమస్యలు అడిగి తెలుసుకొని,సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమస్యల పరిష్కార కోసం ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను అధికారులు ఇబ్బంది పెడితే,చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు,ఓవర్ లోడ్ లాంటి సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయమైన విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని,వ్యవసాయ భోరు బావుల దగ్గర ప్రమాదకరగా వున్న విధ్యుత్ వైర్లు,కరేటు స్తంభాలను పునరుద్ధరించాలి అని అధికారులకు తెలిపారు. ప్రజా ప్రభుత్వం రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే, రైతు రుణమాఫీ,బోనస్ లాంటి పథకాలతో రైతు పక్షపాతిగా నిలిచిందని తెలిపారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట ఎడి నటరాజ్, ఏఈ తరుణ్, సబ్ జనేర్ విక్రమ్, ముజఫర్, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ప్రాణ హాని ఉంది.. టీడీపీ నేత ఆనం వెంకట రమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:**ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రాణ హాని ఉందని టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో జరిగిన అవినీతి, అరాచకాలను వెలికితీస్తు న్నం దుకు ఆయనకు వైసీపీ నేతల నుంచి ప్రాణ హాని ఉందని అన్నారు. కాకినాడ సెజ్‌కు సంబంధించి కేవీ రావుతో చంద్రబాబు కుమ్మక్కయ్యారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. కాకినాడ పోర్టులో చంద్రబాబు నిజంగా తప్పు చేసి ఉంటే గత ఐదేళ్లలో ఏం చేశారని విజయసాయి రెడ్డిని ప్రశ్నించారు. నువ్వో పెద్ద బ్రోకర్‌వి అని విమర్శించారు. నీ దగ్గర ఆధారాలు ఉంటే తీసుకుని వచ్చి కేసు పెట్టు.. పోలీసులు విచారణ జరుపుతుందని స్పష్టం చేశారు.మళ్లీ అధికారంలోకి రాగానే చంద్రబాబును జైలుకు పంపిస్తావా అని విజయసాయి రెడ్డిని హెచ్చరిస్తావా అని ఆనం వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతల మాటలు వింటుంటే చంద్రబాబుకు ప్రాణహాని ఉందని భయం వేస్తుందని తెలిపారు. వీళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. జగన్‌కు విజయసాయిరెడ్డి ఒక చెంచా అని విమర్శించారు. ఏ వాల్యుయేషన్‌తో కాకినాడ సెజ్‌లో కేవీ రావు వాటాను ఎకరాకు రూ.29వేల చొప్పున కొట్టేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. గన్ పెట్టి బెదిరించి కొట్టేసింది ప్రశ్నించారు.

# బంగ్లాదేశ్‌లో మరో ఇస్కాన్ సెంటర్‌కు నిప్పు.. విగ్రహాలు ధ్వంసం




**ఢాకా:** పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ ఆలయాలపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో ఇస్కాన్ కేంద్రానికి దుండగులు నిప్పు పెట్టారు. అందులోని దేవుడి విగ్రహాలను ధ్వంసం చేశారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా జిల్లాలో ఈ సంఘటన జరిగినట్లు ఇస్కాన్ కోల్‌కతా వైస్ ప్రెసిడెంట్ రాధా రామన్ దాస్ తెలిపారు. శనివారం తెల్లవారుజామున 2-3 గంటల సమయంలో నామ్‌హట్టాలో ఇస్కాన్ కేంద్రం పరిధిలోని రాధా కృష్ణ దేవాలయం, మహాభాగ్య లక్ష్మీ నారాయణ ఆలయానికి దుండగులు నిప్పు పెట్టినట్లు తెలిపారు. ఆలయం పైకప్పులను తొలగించి లోపల పెట్రోల్ పోసి నిప్పంటించారని చెప్పారు. దీంతో విగ్రహాలతోపాటు ఇతర వస్తువులు మంటల్లో కాలి ధ్వంసమయ్యాయని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, బంగ్లాదేశ్‌లోని ఇస్కాన్ కేంద్రాలపై దాడులు కొనసాగుతున్నాయని రాధారామన్ దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ దేశంలోని తాత్కాలిక ప్రభుత్వం దృష్టికి ఈ దాడుల విషయం తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని విమర్శించారు. తమ ఆవేదన తగ్గించేందుకు, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, పోలీసులు ఏమీ చేయడం లేదని ఆరోపించారు.

# నాంపల్లి నుమాయిష్‌కు కొనసాగుతున్న ఏర్పాట్లు.. ఈసారి టికెట్ ధరలు పెంపు..!



**హైదరాబాద్:**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నుమాయిష్ నిర్వహణకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జనవరి 1 నుంచి ప్రారంభమై 45 రోజుల పాటు నుమాయిష్ కొనసాగనుంది. నుమాయిష్‌లో స్టాళ్ల నిర్వహణకు 2,500 దరఖాస్తులు రాగా, ఇందులో 2,200 ఫైనల్ చేసినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి బీ సురేందర్ రెడ్డి తెలిపారు. రెగ్యులర్‌గా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక గతేడాది కంటే ఈ సారి ఎంట్రీ టికెట్ ధరలు పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో రూ. 40 ఉండగా, దాన్ని రూ. 50కి పెంచుతున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తామన్నారు. నుమాయిష్ నిర్వహణ ద్వారా వచ్చిన ఫండ్‌ను పిల్లల ఎడ్యుకేషన్‌కు ఖర్చు చేస్తామన్నారు.ఇక నుమాయిష్‌లో హ్యాండ్లూమ్స్, రెడీమెడ్ గార్మెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇంటి ఫర్నీచర్, బొమ్మలతో పాటు ఇతర వస్తువులను విక్రయిస్తారని తెలిపారు. ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రోజు రాత్రి 10.30 గంటలకు నుమాయిష్ స్టాల్స్ తెరిచి ఉంటాయన్నారు. శని, ఆదివారాల్లో మాత్రం రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

# సుప్రీంకోర్టులో సమన్లు పేరిట సైబర్ నేరగాళ్ల భారీ ఉచ్చు-రూ.15 లక్షలు పోగొట్టుకున్న విశ్రాంత ఉద్యోగి

**ఖమ్మం :**ఖమ్మం జిల్లా వైరా పట్టణ కేంద్రంలో ఓ విశ్రాంత ఉద్యోగి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నాడు. అక్షరాలా రూ.15 లక్షల సొమ్మును తన చేజేతులా తన బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేశాడు. తర్వాత బంధువులకు విషయం తెలియడంతో వెంటనే బాధితుడితో కలిసి వైరా పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. శుక్ర, శనివారాల్లో ఈ సైబర్ నేరగాళ్ల వాట్సాప్ బెదిరింపులతో విశ్రాంత ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావు భయంతో భీతిల్లిపోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వైరా మున్సిపాలిటీ 13వ వార్డు హెచ్పీ పెట్రోల్ బంకు సమీపంలో విశ్రాంత ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావు ఉంటున్నాడు. నర్సింహారావు ఉమ్మడి వరంగల్ జిల్లా కమలాపురంలోని ఓ పేపర్ బోర్డులో ఉద్యోగిగా పనిచేసి రిటైర్డ్ అయి వైరాలో నివాసం ఏర్పరచుకున్నాడు. ఆయనకు శుక్రవారం మధ్యాహ్నం వాట్సాప్ ఫోన్ కాల్ వచ్చింది. తాము దిల్లీ ఎయిర్పోర్టు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పారు. మీరు ఐదు విమాన టిక్కెట్లు బుక్ చేసుకున్నారని, ఎక్కడికి వెళ్తున్నారని ప్రశ్నించారు. తాను ఎలాంటి విమాన



టిక్కెట్లు బుక్ చేసుకోలేదని నర్సింహారావు సమాధానమివ్వడంతో మీ విషయం ఏదో తేడాగా ఉందని సీబీఐకి ఫిర్యాదు అందిందని వాట్సాప్ కాల్ చేసిన సదరు వ్యక్తి బెదిరించాడు. ఆ వెంటనే వీడియో కాల్ లోకి వచ్చిన మరో ముగ్గురు వ్యక్తులు కలిసి నర్సింహారావుతో మాట్లాడి బెదిరింపులకు పాల్పడ్డారు.వీడియో కాల్ లో ఉన్న అగంతకులు నర్సింహారావుకు కన్పించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నర్సింహారావు మాత్రం అగంతకులకు కన్పించారు. మీ దగ్గర హవాలా డబ్బు ఉందని, మీరు మోసంతోనే హవాలా వ్యాపారం చేస్తున్నారని, సుప్రీంకోర్టు నుంచి ఆ మేరకు సమన్లు వచ్చాయని, మిమ్మల్ని అరెస్టు చేయాల్సి ఉంటుందని బెదిరించారు. మిమ్మల్ని అరెస్టు చేయకుండా విచారించాలంటే సుప్రీంకోర్టు సమన్లు మేరకు రూ.15 లక్షలను సుప్రీంకోర్టు ఆడిట్ విభాగానికి జమ చేయాలని ఆదేశించారు. ఈ విషయాన్ని మీ బంధువులకు, స్నేహితులకు, పోలీసులకు, ఇతరులకు ఎవరికైనా చెబితే వెంటనే అరెస్టు చేస్తామని బెదిరించటంతో నర్సింహారావు భయకంపితులయ్యాడు. ఆ తర్వాత శుక్రవారం మాదిరిగానే శనివారం కూడా సైబర్ నేరగాళ్లు నర్సింహారావుకు ఇదే విధంగా వీడియో కాల్ చేసి బెదిరించారు.

# నిరుద్యోగులకు శిక్షణ పేరిట వేధింపులకు గురిచేసిన ఆర్మీ మాజీ అధికారి అరెస్ట్



**అమరావతి :** నిరుద్యోగులకు శిక్షణ పేరిట వేధింపులకు గురిచేసిన ఇండియన్ ఆర్మీ కాలింగ్ సెంటర్ నిర్వాహకుడు , మాజీ ఆర్మీ అధికారి బసవ రమణను పోలీసులు అరెస్టు చేశారు. భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ శ్రీకాకుళంతో పాటు పరిసర జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఒక్కొకరి దగ్గర నుంచి రూ.5-10 లక్షల వరకూ వసూళ్లు చేశాడు.శిక్షణ పేరుతో సెంటర్‌కి వచ్చిన అమ్మాయిల గదుల్లో సీక్రెట్ కెమెరాలు పెట్టి వీడియోలు రికార్డు చేశాడు. వాటిని అడ్డుపెట్టుకుని స్నేహితులతో కలిసి అమ్మాయిలను వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకున్న నలుగురు యువకులు అమ్మాయిల ఇంట్లో విషయాన్ని చెప్పినందుకు వారిని బంధించి చిత్రహింసలకు గురిచేశాడు. వారిని విద్యుత్ తీగలతో విఫరీతంగా చితకబాదిన వీడియో వైరల్ కావడంతో బసవ రమణ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకొచ్చాయి.ఈ విషయంపై తీవ్రంగా స్పందించిన ఆదేశించారు.

# అర్హులైన కల్లు కల్లుగీత కార్మికులకు టి ఎఫ్ టి లైసెన్సులు మంజూరు చేయాలి

**- జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్**



**- సంగారెడ్డి :**అర్హులైన కల్లుగీత కార్మికులకు టి ఎఫ్ టి లైసెన్సులు మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ అన్నాడు. శనివారం సంగారెడ్డి లోని జిల్లా కార్యాలయంలో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళు ్ళ గీయడం రాకున్నా వారిని గీత కార్మికులు గా గుర్తించి వారికి అడ్డదారిలో లైసెన్సులు ఇప్పిస్తున్నారని వాటిని వెంటనే నిలిపివేయాలన్నారు. టిఎఫ్ టి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన కల్లుగీత కార్మికులను గుర్తించే వారికి వెంటనే లైసెన్సులు మంజూరు చేసి ఉపాధి కల్పించాలన్నారు. ఈత తాటి చెట్టలను నరికి వేస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలుగిత్యా కార్మిక సంఘం 67 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కమిటీ సభ్యులు ప్రసాద్ గౌడ్ ,కృష్ణ గౌడ్ శ్రీధర్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఎర్రజెండా మహాసభలకు ప్రజలు సహకరించాలి



**సంగారెడ :** సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగుతున్న సిపిఐ(ఎం) రాష్ట్ర 4వ మసభలను జయప్రదం చేయాలని, మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలనీ మహసభల ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు.శనివారం సంగారెడ్డిలో జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో 2025 జనవరి 25 నుండి 28 వరకు జరగనున్న మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్బంగా చుక్క రాములు మాట్లడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో సిపిఎం బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాల నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. సిపిఐ (ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి మహాసభల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా మహాసభలకు ఆర్థికంగా , హార్ధికంగా సహకరించాలని ఆయన కోరారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం పని చేస్తుంద న్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, యాదగిరి, మహిపాల్, విద్యాసాగర్, రేవంత్, నాగేశ్వర్ రావు, లలిత, కృష్ణ పాల్గొన్నారు.

# అష్ట ఉత్తమ జీవన సూత్రాలు - గౌతమ బుద్ధుడి బోధనలు ?

**(08 డిసెంబర్ "బోధి దినోత్సవం" సందర్భంగా)**

భౌద్ధ మతస్థులు ప్రతి ఏట నిర్వహించుకునే ప్రధాన ఉత్సవాల్లో "బోధి దినోత్సవం" కూడా ఒకటిగా పరిగణించబడుతున్నది. 08 డిసెంబర్ పుణ్య గడియల్లో గౌతమ బుద్ధుడు లేదా యువరాజు సిద్ధార్థ్ గౌతముడు జ్ఞానోదయం అయిన శుభ వేళలుగా బోధి దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తారు. సిద్ధార్థుడు జ్ఞానోదయం పొంది గౌతమ బుద్ధుడిగా మారిన రోజుగా ఈ దినోత్సవానికి గుర్తింపు ఉంది. యువ రాజు సిద్ధార్థుడు ప్రజల నిజ జీవితాల్లో ఎదురవుతున్న కష్టాలు, దుఃఖాలు, పీడలు, అనారోగ్యాలు, బాధలు, కడు పేదరికం, మరణాలను చూసి చలించి జీవిత పరమార్థాన్ని తెలుసుకోవడానికి రాజ్య కాంక్షను వదిలి భారత్‌లోని బుద్ధ గయా ప్రాంతంలో బోధి వృక్షం నీడన తపస్సు చేయడం, జ్ఞానోదయం పొందడం జరిగింది. మానవ జీవితంలోని బాధలకు సమాధానంగా 'నిర్వాణ' స్థితికి చేరటం, బుద్ధుడి "అష్ట ఉత్తమ జీవన సూత్రాలు(నోబుల్ యైత్‌ఫోల్డ్ పాథ్)"ను సూచించడంతో ప్రజలు బాధలకు దూరంగా మానసిక ప్రశాంతతతోఎదుగుతూ సంతోషమయ జీవితాలను గడపాలని బోధించారు.

**బోధి దినోత్సవ సంబరాలు:**

బోధి దినం ప్రారంభం 2,500 ఏండ్ల క్రితం ప్రారంభమైందని చరిత్ర పేర్కొంటున్నది. బోధి దినోత్సవం రోజున ఆత్మ విమర్శ చేసుకోవడం, ధ్యానం చేయడం, నూతన తీర్మాణాలను చేసుకోవడం, బుద్ధుడి బోధనలను మననం చేసుకోవడం, వాటిని తూచా తప్పకుండా పాటించడానికి సంకల్పం తీసుకోవడం లాంటి సత్కార్యాలు చేపడతారు. వివేకం, కరుణ, భౌతిక సుఖాల పట్ల నిరాసక్తత లాంటివి మనిషి సుఖ జీవనానికి సోపానాలుగా ఉపకరిస్తాయని నమ్ముతారు. ఆధ్యాత్మిక ఆచారాలను పాటించిన మానవ జీవితాల్లో సానుకూల శక్తి ఉద్భవించి జ్ఞానోదయ స్థితికి చేరుతారని, మరో దుఃఖమయ జీవితం లేకుండా మోక్షం సిద్ధిస్తుందని బుద్ధుడు బోధించాడు.

**గౌతమ బుద్ధుడు బోధించిన ఎనిమిది సన్మార్గాలు:**

గౌతమ బుద్ధుడి బోధనల్లో ఎనిమిది జీవన మార్గాలు సూచించడం జరిగింది. సన్మార్గ దర్శనం/ఆలోచనలు(రైట్ వ్యూవ్), సరైన తీర్మాణాలు తీసుకోవడం(రైట్ రెజొల్యూషన్స్), సుభాషణ గుణం(రైట్ స్పీచ్), సత్కార్యాలను చేయడం(రైట్ ఆక్షన్), సక్రమ మార్గంలో జీవనోపాధులు పొందడం(రైట్ లైవ్‌లీవుడ్), సరైన కృషి చేయడం(రైట్ ఎఫర్ట్), మానసిక ఆలోచనలు చక్కగా ఉండడం(రైట్ మైండ్‌ఫుల్‌నెస్), చక్కటి ఏకాగ్రతను పొందడం(రైట్ కాన్‌సెంట్రేషన్) అనే ఎనిమిది జీవన సూత్రాలను గౌతమ బుద్ధుడు బోధించడం జరిగింది.

అందరు ఆనందంగా, ఆరోగ్యంగా, పవిత్ర భావనలతో బాధలకు దూరంగా జీవించాలని బుద్ధుడు ఆకాంక్షించాడు. మనిషి కర్మకు కారణం మనస్సు మాత్రమే. మనం ఏ విధంగా ఆలోచిస్తే, ఆచరణలో పెడితే, అదే తప్పక జరుగుతుంది. ఆనందానికి మార్గం లేదు. ఆనందంగా ఉండడమే ఓ ఉత్తమ మార్గం అని గౌతముడు బోధించాడు. పంచడంతో ఆనందం తరిగి పోదని గుర్తుంచుకోవాలి. ఒక కొవ్వత్తి వేల కొవ్వత్తులను వెలిగించినట్లు ఒక మహోన్నతుడు వేల మందికి జీవనానంద రహస్యాలను బోధించగలడు.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మంచి నాయకులుగా ఎదగండి

**ఏడాదిలోనే యువతకు 50 వేలకు పైగా ఉద్యోగాలు..**
**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లండి..**
**యువజన కాంగ్రెస్ నాయకులకు సంపూర్ణ సహకారం..**
**నీలం మధు ముదిరాజ్..**
**యువజన కాంగ్రెస్ కు నూతనంగా ఎన్నికైన నాయకులకు సన్మానం..**





**పటాన్ చెరు :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యువజన కాంగ్రెస్ నేతలు మంచి నాయకులుగా ఎదగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఇటీవల ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలల్లో గెలుపొందిన వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శనివారం నీలం మధు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్ గార్లతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు వారితో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో యువతకు పెద్ద పీట వేస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగ యువతకు అండగా నిలబడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి నేతకు పార్టీ గుర్తించి గౌరవిస్తుందన్నారు. గతంలో యువజన కాంగ్రెస్ నాయకులుగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన యువ నేతలంతా ప్రభుత్వంలో ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీగా, అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో మరియు వివిధ నియోజకవర్గాలలో వివిధ హోదాలలో యువజన కాంగ్రెస్ కు ఎన్నికైన నాయకులంతా పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నన్ను కలిసిన వారిలో నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిహనుమంత అనిల్, పటాన్చెరువు అసెంబ్లీ ప్రెసిడెంట్ నవీన్ ముదిరాజ్, పటాన్చెరు మండల్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉమర్, వైస్ ప్రెసిడెంట్ చిన్న సాయి, ప్రధాన కార్యదర్శి శివ యాదవ్,రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మన్నే నరేందర్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ బాబా, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.యువజన కాంగ్రెస్ నాయకులకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నివేళలా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రజా అవసరాల పరిష్కారమే మా ఎజెండా...

**ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం..**
**నీలం మధు ముదిరాజ్..**
**ప్రతి పథకాని సవివరంగా వివరించిన నీలం..**
**బచ్చుగూడలో ప్రజా పాలన విజయోత్సవాలు..**
**హాజరైన ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్..**







**పటాన్ చెరు :** ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
శనివారం పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామపంచాయతీ పరిధిలో పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు సాయి కుమార్, నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ గార్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామని, సంక్రాంతి సందర్భంగా పెట్టుబడి సహాయమైన రైతు భరోసాను సైతం జమ చేస్తామని తెలిపారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనను తెలంగాణ అస్తిత్వానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతోందని దశలవారీగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా మార్చుతామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో %ూజజ% మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాట సుధారాణి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# నాడు వారు...నేడు వీరు ..ప్రశ్నిస్తే ఎదురుదాడులు

రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్ధించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వ్లలె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం

**మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు.**

**రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం**





**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,7** ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి మొబైల్ యాప్.వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత జవాబుదారితనం తో ఇండ్ల నిర్మిస్తామన్నారు.పేదవాని కలలు నిజం చేసేందుకే ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తు%శీ%దన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు.మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాలగురించి ఈ సందర్భంగాఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతంఅవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,7,** నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, వంట గదిలోని కూరగాయలు, ఆకుకూరలు, వంట సరుకులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వండే పదార్థాలలో సరుకుల పరిమాణాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం, సమయానుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేయకుండా, నాసిరకం లేకుండా సరిచూసుకోవాలని, వంట గది, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే బోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పరీక్షించి, విద్యకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందని, తదనుగుణంగావిద్యార్థులు శ్రద్ధగా చదువుకొని,పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని,చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని తెలిపారు.ఈపర్యవేక్షణలో తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



# చెరువు లో పడి వ్యక్తి మృతి





**తూప్రాన్, డిసెంబర్ 07,** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో బార్బర్ షాప్ యాజమాని సాట్కూరి బాలరాజు (45) అనే వ్యక్తి శనివారం ప్రమాదవశాత్తు పెద్ద చెరువు లో పడి మృతి చెందాడు. శనివారం ఉదయం వాకింగ్ చేసిన తర్వాత తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో దర్శనం చేసుకొని అతని మోటార్ బైక్, తన మొబైల్ ఫోన్ ను కట్ట పై పెట్టీ కాళ్లుకడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించాడు. ఎంత సేపటికీ బార్బర్ షాపుకి గాని, ఇంటికి గాని రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు వెతుకడంతో కట్ట పై బైక్ కన్పించడం తో అనుమానం వచ్చి చెరువులో గాలించగా బాలరాజు మృత దేహం లభించింది. ఈ మేరకు తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చెరువులో కాళ్ళు కడుకోవడానికి వెళ్లి కాలు జారీ పడి మృతి చెందాడు. బాలరాజు కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

# సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?

తెలంగాణలో సన్నబియ్య ఆశలు సన్నగిల్లినట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం పంపిణీకి మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. కానీ ఇప్పటివరకు సన్న బియ్యం అస్సలే సేకరించలేదు. మరో ఆరు నెలలకు అవసరమైన దొడ్డు బియ్యం సేకరణ కోసం అధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పట్లో సన్న బియ్యం పంపిణీ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. న్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ పెద్దల ఆలోచన బెడిసికొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. సన్న ధాన్యానికి బోన స్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగవుతాయని, వాటి ద్వారా సన్న బియ్యం ఇవ్వొచ్చని ఆలోచించినట్టు తెలుస్తున్నది. ఇందుకు విరుద్ధంగా పౌరసరఫరాల సంస్థకు సన్నాలు రాకపోవడంపై అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వాస్తవానికి సన్న బి య్యం పంపిణీకి ఏటా 24లక్షల టన్నుల బి య్యం, 36లక్షల టన్నుల ధాన్యం అవసరం. కానీ ఇప్పటివరకు సివిల్ సైప్లై సంస్థ 10 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఇంకో 5లక్షల టన్నులు రావొచ్చని అంచనా వేస్తున్నారు.

# పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియాకు భారీ ఆధిక్యం.. టీమిండియా పుంజుకుంటుందా?

ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో ఆతిథ్య జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. రెండో రోజు తొలి ఇన్నింగ్స్ లో 337 పరుగులకు ఆలౌటైంది. బుమ్రా, సిరాజ్ చెరో నాలుగు వికెట్లతో రాణించినా.. ట్రావిస్ హెడ్ సెంచరీ, లబుషేన్ హాఫ్ సెంచరీతో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్ లో 157 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. హెడ్ సెంచరీ.. ఆస్ట్రేలియాకు లీడ్అడిలైడ్ లో జరుగుతున్న డేనైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా కేవలం 180 పరుగులకే కుప్పకూలిన విషయం తెలిసిందే. అయితే ఆస్ట్రేలియా మాత్రం ట్రావిస్ హెడ్ (140) సెంచరీ, లబుషేన్ (64) హాఫ్ సెంచరీతో తొలి ఇన్నింగ్స్ లో 337 పరుగులకు ఆలౌటైంది. ఇండియా తరపున బుమ్రా, సిరాజ్ చెరో నాలుగు వికెట్లు తీసుకున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, అశ్విన్ చెరొక వికెట్ తీయగా.. కొత్త బౌలర్ హర్షిత్ రాణా వికెట్ తీయకపోగా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తొలి




ఇన్నింగ్స్ లో లభించిన ఈ భారీ ఆధిక్యంతో రెండో టెస్టుపై ఆస్ట్రేలియా పట్టు బిగించింది. ఇక్కడి నుంచి కోలుకొని టీమిండియా మళ్లీ గాడిలో పడటం అంత సులువైన పనిలా కనిపించడం లేదు. రెండో ఇన్నింగ్స్ లో ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్ లో గట్టెక్కడం సాధ్యం కాకపోవచ్చు. ట్రావిస్ హెడ్ వరల్డ్ రికార్డుటీమిండియా అంటేనే చెలరేగిపోయే ట్రావిస్ హెడ్ మరోసారి మన బౌలర్లకు చుక్కలు చూపించాడు. గతేడాది డబ్ల్యూటీసీ ఫైనల్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మరోసారి గుర్తు చేస్తూ.. అడిలైడ్ లో జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో సెంచరీ బాదాడు. రెండో రోజు ఆటలో హెడ్ కేవలం 111 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. రెండేళ్ల కిందట ఇంగ్లండ్ పై 112 బంతుల్లో సెంచరీ చేసి నెలకొల్పిన తన రికార్డును తానే తిరగరాశాడు.అడిలైడ్ లోనే 2022లో వెస్టిండీస్ తో జరిగిన మరో డేనైట్ టెస్టులోనూ హెడ్ 125 బంతుల్లో సెంచరీ చేశాడు. అడిలైడ్ లో అతనికిది మూడో సెంచరీ. రెండో రోజు తొలి సెషన్ లో స్మిత్ కేవలం 2 పరుగులకే ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన హెడ్.. అలవోకగా ఇండియన్ బౌలర్లను ఎదుర్కొన్నాడు. ఇండియన్ పేసర్లను అటాక్ చేస్తూ ఒత్తిడిలోకి నెట్టాడు.

# పింక్ బాల్ టెస్టులో మరో వరల్డ్ రికార్డు.. తన రికార్డు తానే బ్రేక్ చేసిన ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్

పింక్ బాల్ టెస్టులో ఇండియన్ బ్యాటర్లు ఒక్కో పరుగు కోసం కిందామీదా పడగా.. ఆస్ట్రేలియా స్టార్ ట్రావిస్ హెడ్ మాత్రం అలవోకగా సెంచరీ బాదేశాడు. అంతేకాదు ఈ సెంచరీతో ఓ వరల్డ్ రికార్డును కూడా తన పేరిట రాసుకున్నాడు. ఓ డేనైట్ టెస్టులో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రికార్డు అది. గతంలోనూ ఇది అతని పేరిటే ఉండటం గమనార్హం.ట్రావిస్ హెడ్ వరల్డ్ రికార్డుటీమిండియా అంటేనే చెలరేగిపోయే ట్రావిస్ హెడ్ మరోసారి మన బౌలర్లకు చుక్కలు చూపించాడు. గతేడాది డబ్ల్యూటీసీ ఫైనల్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మరోసారి గుర్తు చేస్తూ.. అడిలైడ్ లో జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో సెంచరీ బాదాడు. రెండో రోజు ఆటలో హెడ్ కేవలం 111 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. రెండేళ్ల కిందట ఇంగ్లండ్ పై 112 బంతుల్లో సెంచరీ చేసి నెలకొల్పిన తన రికార్డును తానే తిరగరాశాడు.అడిలైడ్ లోనే 2022లో వెస్టిండీస్ తో జరిగిన



మరో డేనైట్ టెస్టులోనూ హెడ్ 125 బంతుల్లో సెంచరీ చేశాడు. అడిలైడ్ లో అతనికిది మూడో సెంచరీ. రెండో రోజు తొలి సెషన్ లో స్మిత్ కేవలం 2 పరుగులకే ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన హెడ్.. అలవోకగా ఇండియన్ బౌలర్లను ఎదుర్కొన్నాడు. ఇండియన్ పేసర్లను అటాక్ చేస్తూ ఒత్తిడిలోకి నెట్టాడు. బుమ్రా బౌలింగ్ లో ఆచితూచి ఆడినా.. హర్షిత్ రాణాను చితకబాదాడు. 78 పరుగుల దగ్గర లైఫ్నిజానికి హెడ్ కు ఈ ఇన్నింగ్స్ లో ఓ లైఫ్ దొరికింది. అతడు 78 పరుగులు దగ్గర ఉన్న సమయంలో అశ్విన్ బౌలింగ్ లో ఓ షాట్ ఆడబోగా అది గాల్లోకి లేచింది. మిడాన్ లో ఉన్న సిరాజ్ ఆ క్యాచ్ అందుకోవడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఆ మరుసటి ఓవర్లోనే హర్షిత్ రాణా బౌలింగ్ లో హెడ్ ఆడిన షాట్.. వికెట్ కీపర్ పంత్, రెండో స్లిప్ లో ఉన్న రోహిత్ మధ్యలో నుంచి వెళ్లిపోయింది.ఆ సమయంలో ఫస్ట్ స్లిప్ లేకపోవడంతో హెడ్ బతికిపోయాడు. చివరికి సిరాజ్ బౌలింగ్ లోనే హెడ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హెడ్ 141 బంతుల్లోనే 17 ఫోర్లు, 4 సిక్స్ లతో 140 రన్స్ చేయడం విశేషం. అతని సెంచరీకి తోడు లబుషేన్ హాఫ్ సెంచరీతో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్ లో భారీ ఆధిక్యం లభించింది.

# పింక్ బాల్ టెస్టులో ఓటమి అంచున టీమిండియా.. రెండో రోజూ ఆస్ట్రేలియాదే పైచేయి..




ఆస్ట్రేలియాతో జరుగుతున్న డేనైట్ టెస్టులో టీమిండియా ఓటమి దాదాపు ఖాయమైంది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియాకు భారీ స్కోరు సమర్పించుకున్న ఇండియన్ టీమ్.. తర్వాత రెండో ఇన్నింగ్స్ లోనూ బ్యాట్ తో విఫలమవుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్ లో 5 వికెట్లకు 128 రన్స్ చేసింది. ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకునేందుకు మరో 29 పరుగులు చేయాల్సి ఉంది.పింక్ బాల్ టెస్టు చేజారినట్లే..అడిలైడ్ లో జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో మూడో రోజే టీమిండియా ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియాకు 157 పరుగుల ఆధిక్యం సమర్పించుకోగా.. రెండో ఇన్నింగ్స్ లోనూ టాప్, మిడిలార్డర్ బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఓపెనర్లు రాహుల్ (7), యశస్వి (24), విరాట్ కోహ్లి (11), శుభ్‌మన్ గిల్ (28), రోహిత్ శర్మ (6) చేతులెత్తేశారు.రెండో రోజు ఆట ముగిసే సమయానికి రిషబ్ పంత్ 28, నితీష్ కుమార్ రెడ్డి 15 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఐదు వికెట్లకు 128 పరుగులతో ఉండగా.. ఇంకా 29 పరుగులు వెనుకబడే ఉంది. మూడో రోజు ఉదయం ఈ ఇద్దరూ ఎంత సేపు క్రీజులో ఉంటారన్నదానిపై టీమిండియాకు ఆధిక్యం ఆధారపడి ఉంది.రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా పేసర్ల దెబ్బకు టీమిండియా బ్యాటర్లు నిలవలేకపోయారు. నాలుగో ఓవర్లో 12 పరుగుల దగ్గరే తొలి వికెట్ పడింది. రాహుల్ 7 పరుగులకే ఔటయ్యాడు. ఆ తర్వాత గిల్ తో కలిసి యశస్వి ఇన్నింగ్స్ నిర్మించేలా కనిపించినా.. అతడు కూడా 24 రన్స్ చేసి పెవిలియన్ చేరాడు.ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్, బోలాండ్ చెరో రెండు వికెట్లు తీయగా.. స్టార్క్ కు ఒక వికెట్ పడింది. రెండో ఇన్నింగ్స్ లో ఓవర్ కు ఐదుకుపైగా పరుగులు చేసినా.. వికెట్లు కాపాడుకోవడంలో మాత్రం మనవాళ్లు విఫలమయ్యారు. దీంతో ఈ మ్యాచ్ లో ఓటమి నుంచి గట్టెక్కడం అంత సులువుగా కనిపించడం లేదు.ఆస్ట్రేలియా 337 ఆలౌట్అంతకుముందు తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 337 రన్స్ కు ఆలౌటైంది.

# పింక్ బాల్ టెస్ట్ బుమ్రా జోరు లబుషేన్‌ను ఔట్ చేసిన నితీష్ సిరాజ్‌కు పనిష్‌మెంట్?

పింక్ బాల్ టెస్ట్‌లో రెండో రోజు తొలి సెషన్‌లో భారత్ ఆధిపత్యాన్ని కనబరిచింది. బుమ్రా, నితీష్ కలిసి ఆసీస్ జోరుకు కళ్లెం వేశారు. 86 పరుగుల వద్ద రెండో రోజును ప్రారంభించిన ఆస్ట్రేలియా...మరో ఐదు పరుగులు మాత్రమే జోడించి మెక్‌స్వీన్ వికెట్ కోల్పోయింది.

తొలిరోజు పట్టుదలతో క్రీజులో నిలిచిన మెక్ స్వీన్‌నురెండోరోజు ఆరంభంలోనే బుమ్రా బోల్తా కొట్టించాడు. 39 పరుగులు చేసిన స్వీన్‌ను పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సీనియర్ ప్లేయర్



స్టీవ్ స్మిత్‌ను ఔట్ చేసి టీమిండియాకు మరో బ్రేక్ ఇచ్చాడు బుమ్రా. స్మిత్ రెండు పరుగులకే పెవిలియన్ చేరుకున్నాడు.నితీష్ రెడ్డి...హాఫ్ సెంచరీ పూర్తిచేసి జోరుమీదున్న లబుషేన్ తెలుగు క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో ఔటయ్యాడు. తొమ్మిది ఫోర్లతో 64 పరుగులు చేశాడు లబుషేన్. ప్రస్తుతం ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ క్రీజులో ఉన్నారు. ట్రావిస్ హెడ్ వన్డే తరహాలోనే ఫోర్లు, సిక్సర్లతో దంచికొండుతోన్నాడు.63 బాల్స్‌లోనే హాఫ్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు.

# ముగిసిన రెండోరోజు ఆట.. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా స్కోరు 128/5



అడిలైడ్ వేదికగా భారత్–ఆస్ట్రేలియా మధ్య ఓవల్ మైదానంలో జరుగుతున్న రెండోటెస్టు రెండో రోజు ఆట ముగిసింది. ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా తొలి ఇన్సింగ్స్‌లో 337 పరుగులకు 157 పరుగుల ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత రెండో ఇన్సింగ్స్‌లో బ్యాటింగ్‌ను ప్రారంభించిన టీమిండియా.. పేలమైన బ్యాటింగ్స్‌తో 128 పరుగులకు ఐదు వికెట్ల కోల్పోయి పీకలోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఇంకా భారత జట్టు 29 పరుగులు వెనుకబడి ఉన్నది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి రిషబ్ పంత్ 28 పరుగులు, నితీశ్ కుమార్‌రెడ్డి 15 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఆస్ట్రేలియా బౌర్లలో పాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ చెరోరెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్‌కి ఒక వికెట్ దక్కింది. ఐదు టెస్టు మ్యాచుల బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా శుక్రవారం అడిలైడ్ ఓవల్ వేదికగా రెండోటెస్ట్ ప్రారంభమైంది. ఇది డే–నైట్ టెస్ట్ మ్యాచ్ గులాబీ రంగు బంతితో జరుగుతున్నది. తొలుత టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌ను ఎంచుకున్నది. తొలి ఇన్నింగ్స్ భారత్ 180 పరుగులకు కుప్పకూలింది.ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన దిగిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసి.. 157 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ట్రావిస్ హెడ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 140 పరుగులతో అజేయంగా నిలిచాడు. టీమిండియా బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో నాలుగు వికెట్ల పడగొట్టారు. నితీశ్‌రెడ్డి, ఆర్ అశ్విన్‌కు చెరో వికెట్ దక్కింది. ఇక రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా తడబడింది. ఆసిస్ బౌలర్ల ముందు బ్యాటర్లు తేలిపోయారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ జోడీ ఇన్నింగ్స్ ప్రారంభించగా.. 12 పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. కేఎల్ రాహుల్ 7 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుట్ అయ్యాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ జైస్వాల్ (24), విరాట్ కోహ్లీ (11), శుభ్‌మన్ గిల్ (28), రోహిత్ శర్మ (6) అవుట్ అయ్యారు. ప్రస్తుతం రిషబ్ పంత్ (28), నితీశ్ రెడ్డి (15) క్రీజులో ఉన్నారు. రిషబ్ పంత్, నితీశ్‌రెడ్డి జోడీ ఏదైనా అద్భుతం చేయగలిగితేనే టీమిండియా మ్యాచ్‌పై పట్టు సాధించే ఛాన్స్ ఉంది. లేకపోతే భారీ ఓటమి తప్పదు.

# మూడో వికెట్ కోల్పోయిన టీమిండియా.. 66 పరుగుల వద్ద విరాట్ అవుట్




బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ ఓవల్ స్టేడియంలో జరుగుతున్న డే–నైట్ టెస్ట్‌లో టీమిండియా ఎదురీదుతున్నది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లు తడబడుతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆల్ అవుట్ అయిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉన్నది. ఇప్పటికే ఓపెనర్లు ఇద్దరు అవుట్ అవగా.. సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ వికెట్‌ను సైతం టీమిండియా కోల్పోయింది. 66 పరుగుల వద్ద విరాట్ (11) స్కాట్ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో.. అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. మరో ఎండ్‌లో శుభ్‌మాన్ గిల్ బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం టీమిండియా 70కిపైగా పరుగులు వెనుకపడి ఉన్నది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 180 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టు 337 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. ప్రస్తుతం టీమిండియా మూడు వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ (28), రిషబ్ పంత్ (7) బ్యాటింగ్ క్రీజులో ఉన్నారు. ఆస్ట్రేలియాలో బౌర్లలో బోలాండ్‌కు 2 వికెట్ల, కమ్మిన్స్‌కు ఒక వికెట్ దక్కింది.

# కష్టాల్లో టీమిండియా.. ఇద్దరు ఓపెనర్లు అవుట్..



బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ ఓవల్‌లో జరుగుతున్న డే–నైట్ టెస్ట్ సిరీస్‌లో టీమిండియా కష్టాల్లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌ను ప్రారంభించిన టీమిండియాకు ఆస్ట్రేలియా బౌలర్లు వరుస షాక్ ఇచ్చారు. మ్యాచ్‌లో ఇద్దరు ఓపెన్లు ఔట్ అయ్యారు. 42 పరుగుల వద్ద యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను బోలాండ్ అవుట్ చేశాడు. జైస్వాల్ 31 బంతుల్లో 24 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో 12 పరుగుల భారత్‌కు తొలి దెబ్బ తగిలింది. కేవలం ఏడు పరుగులు చేసి.. పెవిలియన్‌కు చేరాడు. ఈ మ్యాచ్‌లో పట్టు సాధించాలంటే టీమిండియా తప్పనిసరిగా వికెట్ నష్టపోకుండా భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాల్సి ఉంటుంది.ఆస్ట్రేలియా తన తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో శుభ్‌మన్ గిల్ (17), విరాట్ (5) క్రీజులో ఉండగా.. భారత్ స్కోరు రెండు వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. ప్రసుతం టీమిండియా 100 పరుగులు వెనుకపడి ఉన్నది. ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ 140 పరుగులు చేశాడు. టీమిండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో నాలుగు వికెట్ల పడగొట్టారు. ఆస్ట్రేలియా 86 పరుగుల వద్ద శనివారం ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. అదనంగా మరో 251 పరుగులు జోడించి తొమ్మిది వికెట్లను కోల్పోయింది.

# ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని ఆస్ట్రేలియాకు పంపాలి.. టీమ్ మేనేజ్‌మెంట్‌కు మాజీ కోచ్ శాస్త్రి అడ్వైజ్..!

బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్ నేపథ్యంలో టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నది. అయితే, ఈ సిరీస్‌లో బౌలింగ్ భారమంతా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపైనే పడుతున్నది. ఈ క్రమంలో మాజీ కోచ్ రవిశాస్త్రి టీమ్ మేనేజ్‌మెంట్ కీలక సూచనలు చేశాడు. బుమ్రాపై భారాన్ని తగ్గించేందుకు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని వీలైనంత త్వరగా ఆస్ట్రేలియాకు పంపాలని చెప్పాడు. షమీ ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పాల్గొంటున్నాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ మెడికల్ టీమ్, బీసీసీఐసెలెక్టర్లు షమీ ఫామ్‌ని నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో భారత జట్టు ఆడుతున్నది. ఈ సందర్భంగా రవిశాస్త్రి సూచనలు చేశాడు. షమి చాలానే దేశవాళీ క్రికెట్ ఆడాడని.. బుమ్రా బౌలింగ్‌లో ప్రత్యర్థి జట్టు ఎంత ఒత్తిడికి గురవుతుందో చూడొచ్చని.. అతనిపై భారీగా ఒత్తిడి ఉందని తెలిపాడు. షమీ బెంగాల్ తరఫున దేశవాళీ టీ20 టోర్నీలో ఏడు మ్యాచులు ఆడి ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. పలు




అద్భుతమైన స్పెల్స్ ఉన్నాయి.ఈ నెల 14 నుంచి 18 మధ్య బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్‌కు షమీ అందుబాటులో ఉంటాడని ప్రకటించడం తొందరపాటవుతుందని మాజీ కోచ్ చెప్పుకొచ్చాడు. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టులకు షమీ అందుబాటులో ఉండవచ్చన్నారు. ఇదిలా ఉండగా.. ఆస్ట్రేలియా టెస్టుల్లో షమీకి మంచి రికార్డే ఉన్నది. 12 మ్యాచుల్లో 44 వికెట్లు పడగొట్టాడు. మరో వైపు షమీ ఫిట్‌నెస్ పరిశీలించేందుకు సెలెక్టర్, ఎన్‌సీఏ సిబ్బంది ఇటీవల రాజ్‌కోట్‌కు వచ్చారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా సిరీస్‌కు షమీని ఎప్పుడైనా పంపవచ్చని తెలుస్తున్నది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రస్తుత సిరీస్‌లో బుమ్రా మంచి ఫామ్‌లో ఉన్నాడు. పెర్త్ టెస్టులో మొత్తం ఎనిమిది వికెట్లతో సహా ఇప్పటివరకు 12 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌లో కీలకమైన ఆటగాళ్ల పనిభారాన్ని గమనించాల్సి ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ‘పుష్ప 2’ సినిమాపై నెగిటివ్ ప్రచారం..

## వార్నింగ్ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే సూపర్ కలెక్షన్లు రాబడుతూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. అయితే సోషల్ మీడియాలో ఈ సినిమాపై నెగిటివ్ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కొందరూ వ్యక్తులు వారి సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులను పుష్ప 2 సినిమాలోనివి అని ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ వార్తలపై తాజాగా నిర్మాణ సంస్థ స్పందిస్తూ. ఇలాంటి పనులు



చేస్తున్నవారికి వార్నింగ్ ఇచ్చింది. ఊహాజనితమైన, సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులు పుష్ప-2 చిత్రంలోనివి అంటూ కొంత మంది కావాలని సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తున్నారు. వాంటెడ్ గా కొంత మంది సినిమాపై నెగటివ్ ప్రచారం కోసం కావాలని ఇలాంటివి పోస్ట్ చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఇలాంటి పోస్టులు పోస్ట్ చెయ్యటం మానుకోకపోతే అలాంటి వారిపై చట్ట పరమైన యాక్షన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. అంటూ మైత్రి మూవీ మేకర్స్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చింది. ఊహాజనితమైన, సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులు పుష్ప-2 పోస్ట్ చేస్తున్నారు.

# తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజు



హైదరాబాద్: టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి కల్పించింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యార్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఈ పదవిలో రెండేండ్ల పాటు కొనసాగనున్నారు.దిల్ రాజు అసలు పేరు వెంకటరమణా రెడ్డి. 1990లో పెళ్లి పందిరి సినిమాతో డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ ప్రారంభించారు. అనంతరం దిల్ సినిమాతో నిర్మాతగా మారారు. ఆ చిత్రం విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సినిమాలు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ సినిమాలే కాకుండా చిన్ని చిత్రాలు కూడా నిర్మిస్తూ అనేకమందికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్నవారిని ప్రోత్సహించేందుకు గాను దిల్ రాజు డ్రీమ్స్ పేరుతో కొత్త బ్యానర్ ప్రారంభిస్తున్నానని ఇటీవలే ప్రకటించారు. దీనికోసం ఒక వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేయనున్నారు.ఆయన ప్రస్తుతం మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అగ్రదర్శకుడు శంకర్, రామ్‌చరణ్ కాంబినేషన్‌లో ఆయన నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం ‘గేమ్ చేంజర్’ జనవరి 10న, వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమా జనవరి 14న విడుదల కానున్నాయి.

# ఒక రోజు.. ప్రేమకథ దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి



దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. ‘రామాయణ’ చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు.ఈ చిత్రానికి ‘ఏక్ దిన్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇదిలావుండగా ఇటీవల విడుదలైన ‘అమరన్’ చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సినిమాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అలాంటి సినిమాలు తీయొద్దు



పురుషాధిక్యాన్ని, పితృస్వామ్య భావనలను ప్రతిబింబించే సినిమాలను తాను వ్యతిరేకిస్తానని, అలాంటి కథలు సమాజాన్ని కొన్ని ఏళ్లు వెనక్కి తీసుకెళ్తాయని వ్యాఖ్యానించారు బాలీవుడ్ అగ్ర నటుడు, మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్. ఇటీవల ఓ అంతర్జాతీయ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పైవిధంగా స్పందించారు.గతకొంతకాలంగా మేల్ డామినేట్ స్టోరీస్ ఎక్కువగా వస్తున్నాయి. దశాబ్దాల కిందటే సమసిపోయిన పితృస్వామ్య భావాలను ప్రోత్సహించే కథాంశాలను తెరకెక్కిస్తున్నారు. అలాంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సాధిస్తున్నాయి. ఈ ధోరణి మంచిది కాదు. ఇప్పుడు సమాజం అన్ని రంగాల్లో ఆధునిక ఆలోచనలతో పురోగమిస్తున్నది.అయినా ఇప్పటికీ పరిష్కారించాల్సిన సామాజిక సమస్యలున్నాయి. వాటిపై దృష్టి పెడితే సమాజ అభ్యున్నతికి సృజనాత్మక మార్గంలో సహాయం చేసినవాళ్లమవుతాం. స్త్రీకి కొంతమేరకే స్వేచ్ఛనివ్వాలనే ఆలోచనలు పురుషుల్లోని అభద్రతాభావాన్ని సూచిస్తాయి. నేటి స్త్రీలు స్వీయ నిర్ణయాలతో ముందుకెళ్తున్నారు.వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషలపై ఉంది’ అని అమీర్ వ్యాఖ్యానించారు. స్త్రీ సాధికారత ప్రధానాంశంగా ఆయన నిర్మించిన ‘లాపతా లేడీస్’ చిత్రం ప్రశంసలతో పాటు ఈ ఏడాది భారత్ నుంచి ఆస్కార్ బరిలో పోటీపడుతున్న అధికారిక చిత్రంగా నిలిచింది.

# ‘పుష్ప 2’ సినిమాకు అండగా నిలిచిన జాన్వీ కపూర్..


అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప 2’ సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండియాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో ‘పుష్ప 2’ ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్



ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ

వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. ‘పుష్ప2’ సినిమాకు మద్దతుగా నిలిచింది.జాన్వీ మాట్లాడుతూ.. ‘పుష్ప 2’ కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# ‘పుష్ప 2’ జాతర సీన్ చూసి మహిళలకు పూనిన అమ్మవారు..



అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘పుష్ప ది రూల్’ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహించగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటించింది. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. అయితే ఈ సినిమాలో సెకండ్ ఆఫ్‌లో వచ్చే ‘గంగో రేణుక తల్లి’ జాతర సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.ఈ జాతర ఎపిసోడ్‌లో అల్లు అర్జున్ మాస్ తాండవం చేశాడు. దాదాపు 30 నిమిషాలకు పైగా ఉన్న ఈ సీన్ బన్నీ కెరీర్‌కు హైలెట్‌గా నిలిచింది. అయితే ఈ జాతర సీన్ వచ్చినప్పుడు థియేటర్లలో పలువురు మహిళలకు అమ్మవారు పూనింది. జాతర పాట వస్తుంటే.. అమ్మవారు పూనడంతో పక్క సీట్లలో ఉన్న ప్రేక్షకులు వారిని శాతింపజేశారు. కాగా.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

# హీరోయిన్‌ను పెళ్లి చేసుకున్న ‘కలర్ ఫోటో’ దర్శకుడు

కలర్ ఫోటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతో పాటు నటుడు వైవా హర్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కలర్‌ఫోటో సినిమాతో డైరెక్టర్‌గా మంచి ఫేం సంపాదించాడు సందీప్ రాజ్ ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్



మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫోటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందీని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించించింది.

# సాయిపల్లవితో నటించాలంటే భయం : నాగ చైతన్య



టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. భానుమతి హైబ్రిడ్ పిల్లా అంటూ ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మనసులను దోచుకుంది ఈ భామ. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, పడి పడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. అయితే రీసెంట్‌గా ఒక టాక్ షోలో పాల్గొన్న నాగ చైతన్య సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.దగ్గుబాటి హోస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోలో రీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. అయితే షోలో భాగంగా రానా సాయి పల్లవి గురించి అడుగగా.. చైతూ మాట్లాడుతూ.. సాయిపల్లవితో నటించాలి అన్న.. డాన్స్ చేయాలన్న భయం వచ్చేస్తది బావ (రానా). నువ్వు సాయిపల్లవితో విరాట పర్వం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించుకున్నావు. కానీ నాకు అలా లేదు తనతో చేసేటప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందేహం వస్తుంది అంటూ నాగ చైతన్య చెప్పుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861